# మూడు రకాల భవిష్యత్తులు

రచన:

బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



# మూడు రకాల భవిష్యత్తులు



రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

మొదటి ముద్రణ : నవంబరు, 2025
ప్రతులు : 2,000

వెల : రూ.50/-

పుస్తకముల కొరకు :-
**తటవర్తి వీరరాఘవరావు,**
తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.
సెల్ : 94901 71853, 9440309812

## తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 10)గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 11) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 12) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 13) పంచకోశాలు | - | రూ.60/- |
| 14) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 15) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 16) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

a) Channel Name : Tatavarthy Veera Raghava Rao. ఇందులో 2500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే PMC వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క YouTube Channel ప్రారంభించారు. Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు Tatavarty Spiritual Trainees ఛానెల్‌లో చూడండి.

d) Direct గా YouTube app లోకి వెళ్ళి search bar లో Tatavarthy Veera Raghava Rao అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

# మూడు రకాల భవిష్యత్తు

ప్రతి మానవుడికి మూడు రకాల భవిష్యత్తులు ఉంటాయి. చాలా మంది చనిపోయేవరకు ఉండే జీవితమే అంటే ఈ జన్మలో ఉండే జీవితమే భవిష్యత్తు అనుకుంటారు, కానీ అది ఆ జీవితానికి మాత్రమే భవిష్యత్తు.

కాని చనిపోయిన తర్వాత కూడా మీరు ఉంటారు, అంటే మీకు ఇంకొక జీవితం ఉంటుంది. అదికూడా మీ భవిష్యత్తే!

అంతేకాదు చనిపోయిన తర్వాత కూడా మీరు ఇంకో జన్మ తీసుకుంటారు. ఆ జన్మలో ఉండే జీవితం కూడా మీ భవిష్యత్తే!

ఇక్కడ మీరు గమనిస్తే ఈ జన్మలోని శేషజీవితం మీ భవిష్యత్తే, మీరు చనిపోయిన తర్వాత ఉండే జీవితం కూడా మీభవిష్యత్తే, మరల ఇంకో జన్మ తీసుకున్నాక ఉండే జీవితం కూడా మీ భవిష్యత్తే! ఇలా ప్రతి ఒక్క మానవునికి మూడు రకాల భవిష్యత్తులు ఉన్నాయి.

సాధారణంగా మీరు భవిష్యత్తు బాగుండటం కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తారు. ఎంతో కష్టపడతారు, ఎన్నో సమకూర్చు కుంటారు. ఎందుకు అంటే చనిపోయేదాకా మీ జీవితంలో ఏ లోటూ రాకుండా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలి అని అనుకుంటారు. మీ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉండాలి అనుకుంటారు. అసలు మీ అవసరాలు ఏమిటంటే కూడు, గూడు, గుడ్డ, తోడు.

ఇక్కడ గూడు అంటే మీరు నివసించడానికి ఒక ఇల్లు, కూడు అంటే మీరు బ్రతకటం కోసం ఆహారం, గుడ్డ అంటే కట్టుకోవడానికి బట్ట, తోడు అంటే భార్యకు భర్త , భర్తకు భార్య. ఇలా వీటితో మీ జీవితంలో ఏ లోటు రాకూడదని అనుకుంటూ ప్రయత్నిస్తారు. అందుచేత బ్రతికినన్నాళ్ళు అవసరాలకు సరిపడా ఆదాయం వచ్చేటట్టు ఏర్పాటు చేసుకుంటారు.

అలాగే మీ శరీర సుఖానికి కూడా ఏర్పాటు చేసుకుంటారు. అలా ఈ భూమి మీద మానవులందరూ బ్రతికినంత కాలం భవిష్యత్తు బాగుండాలని ఎంతో తపన పడతారు.

కానీ ఇక్కడ  గమనిస్తే మీకు ఇంకా రెండు రకాల భవిష్యత్తులు ఉన్నాయి అని తెలుస్తుంది,  అంటే చనిపోయిన తర్వాత కూడా భవిష్యత్తు జీవితం ఉంటుందని తెలుసుకోలేక ప్రస్తుత జీవితంలో ఉండే భవిష్యత్తు మాత్రమే బాగుండాలని ప్రయత్నిస్తారు. కానీ చనిపోయాక  ఉండేది ఒక భవిష్యత్తు, మరో జన్మలో వచ్చేది ఇంకొక భవిష్యత్తు కూడా ఉంటాయి.

మనమంతా పూర్వ జన్మలో జీవించాము, చనిపోయాము.  ఆ తర్వాత పై లోకాలలో కొన్నాళ్లు ఉన్నాము, తరువాత ఇప్పుడు ఈ జన్మ తీసుకున్నాము. ప్రస్తుత జీవితం బాగోకపోతే నాకు దేవుడు అన్యాయం చేశాడు, అనే బాధ ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది.  ఇంకా ఏమిటంటే? మీ జీవితం బాగున్నా మీ కుటుంబంలో ఎవరి జీవితమైనా బాగోకపోయినా మీరు బాధపడతారు. అందరూ బాగా ఉండే జీవితం ఉండాలి అనుకుంటారు. మరి అలాగే మీ భవిష్యత్తు జీవితం కూడా బాగుండాలి కదా?

ప్రస్తుత జీవిత భవిష్యత్తు బాగుండాలి అని ఎంత ఆలోచిస్తారో! మిగతా రెండు రకాల భవిష్యత్తు కూడా బాగుండాలని ఆలోచించాలి కదా? దానికి ఈ జీవితంలోనే ప్రయత్నించాలి.

మీరు తరువాత జన్మల గురించి ఆలోచించకపోతే ఇప్పుడు ఎలా బాధపడుతున్నారో అప్పుడు అలానే బాధపడాలి.

భవిష్యత్తు బాగుండాలి అంటే ఇప్పుడు మీరు చేసే ప్రయత్నంపై ఆధారపడి ఉంటుంది.  ఇప్పుడు మీరు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అంతులేని బాధకు గురి అవ్వవలసి వస్తుంది.

ఈ భూమ్మీద చాలా మంది పురుషాహంకారంతో చేయకూడని

పనులు ఎన్నో చేస్తూ ఉంటారు, హింస చేస్తుంటారు, భార్యను బాధిస్తూ ఉంటారు, కానీ వారే మరలా స్త్రీ జన్మ తీసుకొని అటువంటి బాధలు అనుభవించవలసి వస్తుంది. ఆ విషయం తెలియక ప్రస్తుత జీవితంలో అలాంటి పనులు చేస్తున్నారు. తప్పు చేసేటప్పుడు తెలియదు, అనుభవించేటప్పుడు నా బ్రతుకు ఇలా అయిపోయిందే అని అనుకుంటారు. నేను ఆడదాన్ని అయ్యాను అందుకే నాకు ఇలాంటి పరిస్థితి అని అనుకుంటారు.

అందుచేత ఈ జన్మలోనే మిగతా రెండు భవిష్యత్తులు గురించి ఆలోచించాలి, అవి బాగుండాలనే ప్రయత్నం చేయాలి అలా ఈ జీవితంలోనే కాదు మరణానంతర జీవిత భవిష్యత్తు కూడా బాగుండాలి. అలా ఈ మూడు రకాల భవిష్యత్తు బాగుండాలి అంటే మీరు ఎలా జీవించాలి? ఏమిచేయాలి? అనేది తెలుసుకుందాం.

ఇప్పుడున్న జీవితంలో మీ భవిష్యత్తు బాగుండాలి అంటే ముఖ్యంగా మీ బుద్ధిని వికసింప చేసుకోవాలి, మరణించిన తర్వాత ఉండే భవిష్యత్తు బాగుండాలి అంటే జ్ఞానం సంపాదించుకోవాలి, మరలా వచ్చే జన్మ తీసుకున్నాక ఉండే జీవితం బాగుండాలి అంటే యోగి కావాలి.

ఈ మూడు పనులు ఈ జీవితంలో చేసినట్లయితే మీ మూడు రకాల భవిష్యత్తు బాగుండటమే కాదు, మీ జీవిత లక్ష్యం అయిన సత్యలోక ప్రాప్తిని కూడా మీరు పొందగలరు. సహజంగా మానవులందరూ ఐ ఎ ఎస్ పాస్ అవ్వాలంటే అమ్మో అది ఎలా సాధ్యం? అది అందరికీ సాధ్యం కాదు అనుకుని ప్రయత్నించటం మానేస్తారు. కానీ గట్టిగా ప్రయత్నిస్తే ఎవరైనా సాధిస్తారు. అలాగే మీ జీవిత లక్ష్యం అయిన సత్యలోక ప్రాప్తి పొందాలి అంటే మా వల్ల అవదు, ఎవరో గొప్పవారికి సాధ్యం అని అనుకుంటారు. కానీ సాధించేవారు ఉన్నారు కదా?

'యద్భావం తద్భవతి' అన్నారు శ్రీకృష్ణుల వారు. నేను చేయలేను

సాధించలేను అనే భావంలో ఉంటే ఏది చేయలేరు, సాధించలేరు. కానీ వేరేవారు చేయగా నేను ఎందుకు చేయలేను? అని అనుకుంటే మీరు చేయగలరు. మీలోని పిరికి భావం, హీనా భావం తొలగించుకోవాలి. ఉన్నతమైన, ఉదాత్తమైన భావాన్ని పెంచుకోవాలి. ఏదైనా చేయగలిగే సమర్థత ప్రతి ఒక్కరిలో ఉంది. అందులో నేను చేయలేను అనే భావంతోనే మీరు ప్రయత్నమే మానేస్తున్నారు, కానీ ప్రతి ఒక్కరూ అన్ని సాధించగలరు.

ప్రస్తుత జీవిత భవిష్యత్తు బాగుండాలి అంటే మీ బుద్ధిని వికసింప చేసుకోవాలి. ఎందుకంటే ఈ జన్మలో మీ భవిష్యత్తు బాగుండాలి అంటే భవిష్యత్తులో సుఖ సంతోషాలతో జీవించగలగాలి. సుఖం లేకున్నా, సంతోషం లేకున్నా వారికి శాంతి అనేది ఉండదు, అటువంటి జీవితం వలన వారి కష్టాలే ఉంటాయి. అందుచేత ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు ఉండాలి అంటే దుఖం ఉండకూడదు. మరి దుఃఖానికి కారణం తమోగుణం, రజో గుణం. ఈ గుణాలున్న వారు తప్పులు పాపాలు చేస్తారు, దానివల్ల కష్టాలు తెచ్చుకుంటారు. కష్టాలు ఉన్నవారు సుఖపడలేరు, శాంతిగా జీవించలేరు.

కానీ అటువంటి వారు “శ్వాస మీద ధ్యాస” ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేసినట్లయితే మెల్లి మెల్లిగా వాళ్ళు ఈ రెండు గుణాలను వదలి సాత్విక గుణం లోనికి వస్తారు. ఎప్పుడైతే సాత్విక గుణంలోకి వస్తారో వారి బుద్ధి వికసిస్తుంది. అలా బుద్ధి ఎప్పుడైతే వికసిస్తుందో చేయవలసిన పనులే చేస్తారు, చెయ్యకూడని పనులు చేయరు. అలా చెయ్యకూడని పనులు చేయకపోవడం వలన వారికి కష్టాలు రావు, దుఖం ఉండదు.

అటువంటి వారు సుఖ సంతోషాలతో జీవించగలుగుతారు, అటువంటి వారి భవిష్యత్తు బాగుంటుంది. అందుకే ప్రతిఒక్కరూ ఈ జీవితంలో భవిష్యత్తు బాగుండాలి అంటే బుద్ధిని వికసింప చేసుకోవాలి. అలా బుద్ధి వికసింపచేసుకున్న వారి జీవితంలో ఎన్నో మార్పులు వస్తాయి సరైన విధంగా

జీవిస్తారు.  బుద్ధి ఉన్నవారు ఎలా జీవిస్తారో,  ఎలా ప్రవర్తిస్తారో, ఎలాంటి లాభాలు పొందుతారో విదురుడు చెప్పడం జరిగింది.

1) బుద్ధి ఉన్నవాడు కోరికల వెంట కాకుండా తన కర్తవ్యాల వెంట పరిగెడతాడు.

2) ప్రతి దానికోసం వెంపర్లాడడు, తాపత్రయపడడు, అనవసరంగా ఆశపడడు.

3) బుద్ధి ఉన్నవాడు ఏది అవసరమో అదే ఆలోచిస్తాడు, అవసరం లేని దానిని వదిలి వేస్తాడు.

4) ఏదైనా ఒక పని చేస్తే దాని వల్ల వచ్చే లాభం, నష్టం గురించి తెలుసుకుంటాడు. ఆ పని చేయకముందే నాకు లాభమా? నష్టమా? అని ఆలోచిస్తాడు. ఇక్కడ నాకు అంటే శరీరానికి కాదు ఆత్మకి. దేహ లాభం కాదు, ఆత్మ లాభం చూస్తాడు. బుద్ధి ఉన్నవాడు. సాత్విక గుణం లో ఉండి ధ్యానంలోకి రాగలుగుతాడు

5) తాను ఏదైనా కోల్పోతే బాధపడడు, వస్తే సంబరపడడు. బుద్ధి ఉన్నవాడు సమయాన్ని వృధా చేయడు, ఏ పనికి ఎంత సమయం కేటాయించాలో అంత సమయం కేటాయిస్తాడు.

6) బుద్ధి ఉన్నవానికి స్త్రీలోలత్వం, పురుష లోలత్వం, మద్యపానం, జూదం ఇలాంటి వాటి నుండి బయట పడతాడు.

7) బుద్ధి ఉన్నవాడు సంపద ధనం వృధా చేయడు, వాటిని సరైన రీతిలో వినియోగించుకుంటాడు.

8) బుద్ధి ఉన్నవానికి ఏది తప్పు ఏది ఒప్పో తెలుసుకుంటాడు, ఏ పనిచేయాలో, ఏ పని చేయకూడదో తెలుసుకుంటాడు.

9) బుద్ధి ఉన్నవానికి ఎవరు మిత్రుడు ఎవరు శత్రువు అని తెలుసుకో గలుగుతాడు బుద్ధి ఉన్నవాడు శత్రువులను నియంత్రించగలడు.

10) బుద్ధి ఉన్నవాడు సామ, దాన, భేద, దండో పాయాలను దేనిని ఎప్పుడు ఎలా ప్రయోగించాలో తెలిసినవాడు.

11) బుద్ధి ఉన్నవాడు పెద్దలను జ్ఞానులను గౌరవించటం, వారి సాంగత్యంలో ఉండటం, వారి స్నేహాన్ని కోరుకోవడం చేస్తారు.

12) బుద్ధి ఉన్నవాడు మాటలను జాగ్రత్తగా మాట్లాడతాడు.

13) బుద్ధి ఉన్నవాడు అబద్ధమాడడు, వాగ్ధానాలు చేయడు ఇచ్చిన మాటను తప్పడు.

14) బుద్ధి ఉన్నవాడు మాట కన్నా మౌనం బంగారం అని తెలుసుకున్నవాడు. తన ఇంటికి వచ్చిన వారిని మధురంగా పలకరిస్తాడు, ప్రసన్నంగా ఉంటాడు కోపించడు.

15) బుద్ధి ఉన్నవాడు ఎదుటి వ్యక్తి అడిగితేనే తప్ప అనవసరపు సలహాలు ఇవ్వడు.

16) బుద్ధి ఉన్నవాడు ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఎవరిని అవమానించడు.

17) బుద్ధి ఉన్నవాడు ఏమాటకు ఎంత వరకు ప్రతిస్పందించాలో అంతవరకే ప్రతిస్పందిస్తాడు, ఎంతవరకు స్వీకరించాలో అంత వరకే స్వీకరిస్తాడు.

18) బుద్ధి ఉన్నవాడు విషాదం, ఆనందం, గౌరవం, అగౌరవ, లాభం, నష్టం ఇలా ఎందులోనైనా సమ స్థితిలో ఉంటాడు, ఎప్పటికప్పుడు తన జ్ఞానాన్ని వృద్ధి చేసుకుంటాడు.

ఇలా విదురుడు బుద్ధి ఉన్న వాడి లక్షణాలు, ప్రవర్తనను వివరించడం జరిగింది. ఎప్పుడైతే విదురుడు చెప్పినట్టు ఉండగలిగితే, మీ ప్రస్తుత జీవిత భవిష్యత్తు బాగుంటుంది. మనమందరం ధనం ఉంటే బాగుంటాం అనుకుంటాం, కానీ ధనం కాదు బుద్ధి ఉండాలి, బుద్ధి పెంచుకోవాలి, బుద్ధిని వికసింప చేసుకోవాలి, అప్పుడే ఈ జీవితంలో సుఖశాంతులు ఉంటాయి.

# రెండో రకం భవిష్యత్తు

సహజంగా ప్రస్తుతం ఉన్న జీవితంలోని భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారు కానీ, మరణించిన తర్వాత ఉండే జీవితంలోని భవిష్యత్తు గురించి ఆలోచించట్లేదు, అలాగే తర్వాత వచ్చే జన్మలోని భవిష్యత్తు గురించి కూడా ఆలోచించట్లేదు.

కాని చనిపోయిన తర్వాత ఉండే భవిష్యత్తు బాగుండాలంటే మీరు ఉన్నలోకం నుండి ఉన్నతలోకం చేరుకోవాలి. అలా ఉన్నత లోకాలకు చేరుకున్న వారి జీవితం గొప్పగా ఉంటుంది. అలా మీరు ఉన్నత లోకాలకు చేరుకోవాలంటే భూమ్మీద ఉన్నప్పుడే జ్ఞానాన్ని సంపాదించు కోవాలి. అలా పరలోకం లోని భవిష్యత్తు గురించి ఆలోచించకపోతే అక్కడికి వెళ్లిన తర్వాత ఏం సాధించావు? అని అడుగుతారు.

కానీ మానవుని మూడు రకాల జీవితాలు బాగుండాలి అని అనుకునేవారు తమ జీవితంలో ఉన్న ప్రస్తుత భవిష్యత్తు బాగుండటానికి చేయవలసినది చేస్తూ, తర్వాతి రెండు రకాల భవిష్యత్తులు బాగుండడానికి , ఈ జన్మలోనే కృషి చెయ్యాలి.

అలా మీరు జ్ఞానాన్ని సంపాదించుకుంటే పరలోక జీవితం ఎలా బాగుంటుందో తెలుసుకుందాము.

కానీ ఆ పై లోకాలకి చేరుకున్నప్పుడు పై లోకవాసులతో మీకు కౌన్సెలింగ్ జరుగుతుంది. ఏమయ్యా వెళ్ళి ఏం చేశావు? ఏం సాధించావు? అని ప్రశ్నిస్తారు.

కానీ ఎవరైతే భూమ్మీద ఉన్నప్పుడే "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేసి జ్ఞానాన్ని సంపాదిస్తారో, వారు అంతకు ముందు ఉన్న లోకాల కంటే ఇంకా గొప్ప లోకాలకు చేరుకుంటారు. అప్పుడు వారిని కౌన్సెలింగ్ చేసే ఆపై లోకవాసులు ఎంతో అభినందిస్తారు " నాయనా భూమి మీద చాలా కష్టపడ్డావు

జ్ఞానం సంపాదించుకున్నావు ఉన్నత లోకాలకు చేరుకున్నావు" అని ప్రశంసిస్తారు. అలా ప్రశంసలు పొందిన వారి జీవితం అక్కడ వైభవంగా ఉంటుంది. కారణం అక్కడ జ్ఞానాన్ని సంపాదించుకున్న వారితో సాంగత్యం ఉంటుంది, అలా ఉన్నత లోకాలలో ఉండేవారితో జ్ఞానాన్ని పంచుకుంటారు.

మాములు స్కూల్స్ లో సామాన్య పిల్లలను జాయిన్ చేస్తారు. ఎందుకంటే కార్పొరేట్ స్కూల్స్ ఫీజులు కట్టలేక. అక్కడ సామాన్యుల పిల్లలతో సాంగత్యం ఉంటుంది. సహజంగా అటువంటి వారి కుటుంబంలో గొడవలు, కొట్లాటలు, చెడుమాటలతో ఉంటుంది. అందుచేత అటువంటి మాటలే వారి మధ్య వుంటాయి. కానీ కార్పొరేట్ స్కూల్లో పిల్లలను జాయిన్ చేస్తే గొప్పవారి పిల్లలతో సాంగత్యం ఉంటుంది. వారు ఎన్నో గొప్ప విషయాలు తెలుసు కుంటారు. మంచి అలవాట్లు నేర్చుకుంటారు, మంచిగా చదువుకుంటారు.

అలానే ఎవరైతే భూమి మీద జ్ఞానం పొంది ఉన్నత లోకాలకు చేరుకుంటారో వారికి ఋషులు, మహర్షులు, యోగులు లాంటి వారి సాంగత్యం ఉంటుంది. వారు జ్ఞాన పరమైన చర్చలు చేస్తారు. ఆధ్యాత్మికంగా కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటారు.

ఇప్పుడు మీరు ప్రతినెలా 1, 2,3 తేదీలలో జరిగే ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరంలో, మరియు ప్రతి రోజు ఉదయం జరిగే జూమ్‌లో అలాంటి జ్ఞానాన్ని సంపాదించుకుంటున్నారు, అలాంటి సజ్జన సాంగత్యాన్ని చేస్తున్నారు, ఎన్నో జ్ఞానానికి సంబంధించిన విషయాలు తెలుసుకుంటున్నారు, సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. అలాగే పైలోకాలలో కూడా ఉంటుంది.

అక్కడ దేహాలు ఉండవు. అక్కడ నేర్చుకున్న జ్ఞానం ఆత్మలోనే నిక్షిప్తం అవుతుంది. అలా మరలా భూమ్మీద జన్మ తీసుకుంటారు. భూమిమీద ఇంకా ఎక్కువ జ్ఞానం నేర్చుకోవాలి, అనుభవాలు పొందాలి కాబట్టి ఎలాంటి జన్మ తీసుకోవాలి, ఏ ప్రాంతంలో తీసుకోవాలి, స్త్రీగా జన్మించాలా, పురుషుడిగా

జన్మించాలా,  ఎవరిని వివాహం చేసుకోవాలి, ఎలాంటి పిల్లలను పొందాలి అని డిస్కస్ చేసుకొని భూమ్మీద జన్మ తీసుకుంటారు.

సహజంగా క్రిస్టియన్స్‌గా, ముస్లింలుగా పుట్టేవారు ప్రారంభ జన్మలలో ఉంటారు అని పత్రి గారు చెప్పారు. అందుకే వారిలో ఎక్కువ మంది మాంసాహారం తీసుకుంటారు, వారు అదే కరెక్ట్ అంటారు. అలా ఆ మతాలలో పుట్టి నేర్చుకున్నది నేర్చుకొని, తరువాత జన్మలో హిందువుగా ఉన్నత కుటుంబంలో పుట్టి జ్ఞానం మీద ఆసక్తి చూపుతారు.

అందుకే పత్రి గారు ఈ జన్మలో హిందూమతంలో, బ్రాహ్మణ కుటుంబంలో ఆంధ్రాలో జన్మ తీసుకొని , ప్రపంచం అంతా తిరిగి జ్ఞానాన్ని పంచారు. పత్రి గారికి ఎంతో మంది ఆకర్షితులు అయ్యారు. ఆయనకు తెలుసు ఈ ప్రాంతంలో ఎక్కువ మందికి జ్ఞాన ఆసక్తి ఉందని.  అందుకే మనమంతా పత్రి గారి ద్వారానే జ్ఞానం నేర్చుకొని, ఆ జ్ఞానాన్ని అందరికి బోధించే ప్రయత్నం చేస్తున్నాము. మీరు  జ్ఞానాన్ని పొందే కొద్ది దుఖం తగ్గుతుంది అని గమనిస్తారు. అలా  జ్ఞానము  పెంచుకోవడం వల్ల పైలోకాల్లో ఎంతో వైభవంగా ఉంటుంది. అందుకే పైలోక జీవితం బాగుండాలి అంటే జ్ఞానం సంపాదించుకోవాలి అని చెప్పడానికి కారణం.

ఈ ప్రపంచంలో  కర్మ,  అకర్మ అన్నే రెండు బీజాలు (విత్తనాలు) ఉన్నాయి. సహజంగా మానవులు వీటి వల్లనే భోగాలలో చిక్కుకొని పాపాలు చేస్తూ మోక్షాన్ని ఎలా పొందాలో తెలియక బంధాలలో చిక్కుకుంటున్నారు. అలాంటి వారందరికీ పరిష్కారం జ్ఞానం ఒకటే.

కాలిన బీజాలు ఎలా మొలకెత్తవో, అలానే జ్ఞానం పరాకాష్టకు చేరినప్పుడు అంటే బ్రహ్మజ్ఞానికి జన్మలు ఉండవు.  కాలిన బీజాలు ఎంత ప్రయత్నించినా మొక్క రాదు అలానే బ్రహ్మజ్ఞానం పొందితే పాపాలను కాలుస్తుంది, మరలా జన్మలలో చిక్కుకోడు.

అలా ఈ జ్ఞానాన్ని భూమ్మీద పొందాలి అంటే వశిష్టుల వారు బోధించిన ఆధ్యాత్మిక త్రిరత్నాలను పాటించాలి. అంటే "శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయడం, సాత్వికమైన శాఖాహారం తీసుకోవడం, ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవడం, ఆత్మ జ్ఞానము బోదించే వారితో సాంగత్యం చెయ్యడం. ఈ మూడింటితో పాటు పత్రి గారు మనకు ఇంకో విషయం కూడా చెప్పారు, అదే ఈ జ్ఞానమార్గంలో మీరు చేసే సేవ. అంటే జ్ఞానులకు సహకరించడం, జ్ఞానాన్ని ఇతరులకు బోధించడం, తాను జ్ఞానాన్ని పొందటం, ఆ జ్ఞానాన్ని అందరికీ పంచటం ఇలాంటివి చేయాలి. ఇప్పుడు మీరు ఇలాంటి పనులన్నీ చేస్తున్నారు. ఈ పనులన్నీ చేసినప్పుడు మీకు తెలియకుండానే జ్ఞానం కొద్ది కొద్దిగా పెరుగుతుంది. మరణించిన తరువాత జీవితం గొప్పగా ఉంటుంది.

అందరూ జీవించి ఉండగా ఉండే జీవితం గురించి ఆలోచిస్తారు, మరణించిన తర్వాత కూడా జీవితం ఉంటుందని తెలియదు. వారు జ్ఞానం ఎందుకు అనే ప్రశ్న కూడా వేస్తారు. కానీ భూమిమీద ఉండే జీవితం చాలా తక్కువ, మరణించిన తరువాత ఉండే జీవితం శాశ్వతం, గొప్పది కూడా.

ఇక్కడ మీరు గమనిస్తే భూమ్మీద 60 సంవత్సరాలు బ్రతికితే, పై లోకాలలో 60 రోజుల క్రింద లెక్క, అందుచేత శాశ్వతం అయిన పరలోక జీవితం బాగుండ డానికి ప్రయత్నించాలి, అంటే జ్ఞానం నేర్చుకోవాలి. అందుకే పత్రి గారు "భూమి మీద నీ అవసరాలకి సరిపడా సంపాదించుకుని, మిగతా సమయాన్ని జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించు" అని చెబుతారు.

ఆత్మ జ్ఞానానికి సంబంధించిన అద్భుతమైన కార్యక్రమాలు జరిగేటప్పుడు ఎంతో మంది యోగులు, యోగీశ్వరులు వారికి సహకరిస్తారు. సహజంగా దేవుడు గుడిలోనే ఉంటాడని అందరూ అనుకుంటారు. కానీ దేవుళ్లు అంతటా ఉన్నారు, అన్నిటా ఉన్నారు. వారు ఎప్పుడు భూలోక

వాసులను గమనిస్తూ ఉంటారు. మీలా మూడు పూటలా తిని పడుకోరు.

అంతటా ఉన్న దేవుళ్లు ఏం చేస్తారని మీకు సందేహం రావచ్చు. వారు కోటానుకోట్ల లోకాలలో ఉండే మీలాంటి కోటానుకోట్ల ఆత్మలను, వారి పనులను గమనిస్తూ ఉంటారు.

అలా ఆ పైలోకవాసులు ఎంతసేపు అజ్ఞానంలో ఉన్న ఈ జీవాత్మలన్నిటిని జ్ఞానం వైపు నడిపించడమే వారి ప్రయత్నం. మిమ్మల్ని జ్ఞానులను చేయటమే వారి ఆశయం. మీరు ఈ విషయం అర్థం చేసుకోవాలి.

ఎవరైతే భూమి మీద ఈ జ్ఞాన సంబంధమైన కార్యక్రమాలు చేస్తూ ఉంటారో, జ్ఞానాన్ని బోధిస్తూ ఉంటారో, అటువంటి వారికి, పై లోకవాసుల సహకారం అందుతూ ఉంటుంది. వారు చిత్త శుద్ధితో, ఏ స్వార్థమూ లేకుండా, కోరికలు లేకుండా ప్రయత్నం చేసే వారికి అన్నిరకాలుగా సహాయం చేస్తూ ఉంటారు.

సహజంగా ఈ జ్ఞానమార్గంలో మీరు పెద్ద, పెద్ద కార్యక్రమాలు చేయాలనుకున్నపుడు భయపడుతూ ఉంటారు. కానీ మీరు మనో ధైర్యంతో ఆ పని మొదలు పెట్టినప్పుడు అంత పెద్ద కార్యక్రమమైనా ఎలా అయిపోతుందో మీకే తెలియదు. ఎంతో ఆశ్చర్యపోతారు భలే అయిపోయిందే అనుకుంటారు.

ఇక్కడ గమనిస్తే మీరు తలపెట్టిన కార్యక్రమం మంచి కార్యక్రమం కాబట్టి ఆ పనికి ఆ పై లోక వాసులు మీకు సహాయపడతారు. అలా కాకుండా ఆ కార్యక్రమం విజయవంతం కాలేదు అంటే మీలో ఏదో స్వార్థం ఉందని అర్థం చేసుకోండి, మీకు ఆ పని పట్ల విశ్వాసం లేదని తెలుసుకోండి.

పైలోక వాసుల సహాయం ఎలా ఉంటుందంటే మన అవసరానికి తగ్గట్టు సహాయం అందుతుంది, అంటే మీకు ఎక్కువా రాదు, తక్కువా రాదు. ఆ కార్యక్రమం మొదలుపెడితే ఆ పై లోకవాసులు ఎవరో ఒకరి ద్వారా ఆ పని చేయిస్తారు.

కాని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమనే విశ్వాసం మీకుండాలి. మీరు ఏ మాత్రం సందేహించినా, సంశయించినా వారు మిమ్మల్ని పట్టించుకోరు. చూడండి కొంతమంది భీమవరం రావాలి అనుకుంటారు, ఇంట్లో ఇబ్బందిగా ఉంది అని మానేస్తారు. కానీ నేను వెళ్ళగలను, ఆ పని మంచి పని, జ్ఞానం పొందడం కోసం అక్కడికి వెళ్ళాలి, తప్పకుండా నాకు పర్మిషన్ వస్తుంది అనే విశ్వాసం ఉన్నప్పుడు మీకు కచ్చితంగా అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అలాంటి పరిస్థితులు పై లోకవాసులే కల్పిస్తారు.

గుర్తుంచుకోండి మిమ్మల్ని ఎప్పుడూ పూర్ణాత్మలు గమనిస్తూనే ఉంటాయి. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నేను జ్ఞానం పొందాలి, జ్ఞానాన్ని అందరికీ పంచాలి, ఇదే నా ఆశయం అన్నే చిత్తశుద్ధితో ఉంటే మీకు తెలియకుండానే ఎన్నో మీకు స్ఫురిస్తాయి. అలా స్ఫురింపచేసే వారే ఆపై లోకవాసులు.

నేను, రాజ్యలక్ష్మీ అమ్మ ఎన్నో సంవత్సరాలనుండి భీమవరం క్లాస్‌లు, జూమ్ క్లాసులు నిర్వహిస్తున్నాము. ఆ క్లాస్ లలో ఒకసారి చెప్పిన జ్ఞానము ఇంకొకసారి రాదు. అలా ప్రతిరోజు కొత్తగా చెప్పగలగటానికి కారణం, మాకు ఎవరో మహానుభావులు, యోగీశ్వరులు స్ఫురింప జేసినవే. అక్కడ ఉన్న సందర్భాన్నిబట్టి మాకు జ్ఞానం అందుతుందని తెలుసుకోవాలి. అక్కడ చెప్పేది నేను మేడమ్ కాదు, ఎవరో గొప్ప యోగులచేత చెప్పబడుతుంది అని మీరు అర్థం చేసుకోవాలి. అటువంటి జ్ఞానాన్ని మీరు ఎంతో శ్రద్ధతో విని వ్రాసుకుని, చదువుకుని, మననం చేసుకొని, ఆచరించగలిగితే మీరు కూడా జ్ఞానవంతులు అవ్వడానికి ఎన్నో సంవత్సరాలు పట్టదు, కొన్ని నెలల్లోనే మీరు ఎంతోజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు.

ముందు మీరు మీలోని హీనభావం వదలాలి. మీలో వ్యతిరేక భావం

అనేది మీ మనసులో గూడుకట్టుకుపోయింది.  ఎలాగ అంటే ఆ పని నేను చేయలేను,  నేను స్త్రీని, నాకు అంత ధైర్యం లేదు అని ఏమాత్రం సంశయించినా జ్ఞానాన్ని పొందటం సంవత్సరాలే కాదు జన్మలు పడతాయి.

అందుచేత మేము ఆత్మలం అన్న అభిప్రాయంతో మీరు ఎప్పుడూ ఉండాలి,  ధైర్యంగా క్లాస్ లు చెప్పాలి. అలాంటప్పుడే ఆపైలోకవాసులు మీకు సహకారం అందిస్తారు, దానికి మేమిద్దరం ఉదాహరణ. మీరు నిస్వార్ధంగా అందరికి క్లాస్ లు చెప్పేటప్పుడు ఎవరో ఒక యోగి సహకారం ఉంటుందని మరచిపోకండి.

మీరు గమనిస్తే పత్రి గారు కూడా ఎన్నోసార్లు చెప్పారు,  ఓషో లాంటి మహానుభావుల కి కూడా ఒక గొప్ప యోగి ఆత్మ వాకిన్ అయ్యింది, అలా ఆయన చివరి రోజుల్లో ఎంతో అద్భుతమైన,  అనర్గళమైన,  ఆశ్చర్యకరమైన సందేశాలు ఇచ్చారు అని పత్రిగారు వివరించడం జరిగింది.

ఒక మైత్రేయ బుద్ధుడు కూడా పత్రిగారి శరీరంలోకి ప్రవేశించాడు, ఆ మార్పు క్షణాల్లో జరిగిపోయిందని పత్రి గారు చెప్పడం జరిగింది.

అటువంటివారికి చిన్న ఆక్సిడెంట్ గాని, అనారోగ్యం కానీ,  ఆపరేషన్ అయినప్పుడు కాని ఇలాంటి మార్పులు జరుగుతాయని పత్రి గారు చెప్పడం జరిగింది.  అలాంటి మార్పు జరిగిన దగ్గర నుండి వారి సందేశాలలో, ఇచ్చే జ్ఞానంలో ఎంతో ఆశ్చర్యకరమైన మార్పులు జరుగుతాయి.  కాని ఇలాంటి విషయాలు అందరూ గుర్తించలేరు, గుర్తించగలిగిన వారు అదృష్టవంతులు.

ఈ సృష్టిలో ఇలాంటి ప్రాసెస్ ఎప్పుడు జరుగుతూనే ఉంటుంది. ఎవరో ఒక మహానుభావుడు నిష్క్రమించినంత మాత్రాన ఈ ప్రయత్నము, ఈ ప్రొసెస్ ఆగిపోదు.  ఎవరైతే అర్హత కలిగిన వారు ఉంటారో! వారిద్వారా ఈ పనులు జరుగుతూ ఉంటాయి.  ఆ పైలోక వాసులకు అందరూ సమానమే. కాని ప్రతి ఒక్కరికీ జ్ఞానం నేర్చుకునే విషయంలో శ్రద్ధ,  పట్టుదల,  విశ్వాసం,

నమ్మకం ఉండాలి.

పత్రిగారి నుండి వెలువడే ప్రతి సందేశం మీరు చాలా సీరియస్ గా తీసుకోవాలి. అంతేకాని ఇతర విషయాల పట్ల ఆసక్తి ఉండకూడదు, సంసారవ్యామోహం నుండి బయటపడాలి. అలా మీరు ఆసక్తిని పెంచుకోవాలి, నిస్వార్థంగా జీవించడానికి ప్రయత్నించాలి, లోక కళ్యాణమే ఆశయంగా చేసుకోవాలి, ఇలా ఉండగలిగినప్పుడు అనతికాలంలోనే ఎంతో గొప్పవారిగా మీరు ఎదుగుతారు. అంటే మీలో వచ్చిన మార్పు మీకే ఆశ్చర్యం కలిగిస్తుంది. అందుకే మేమిద్దరం చెప్పే మాటలు ఎప్పుడు సామాన్యంగా తీసుకోకూడదు.

ఇప్పుడు మనం రెండవ రకం భవిష్యత్తు గురించి తెలుసుకుంటున్నాం. అంటే జ్ఞానం పొందాలి అని తెలుసుకుంటున్నాం. అలా జ్ఞానాన్ని పొందటానికి వశిష్టులవారు చెప్పిన ఆధ్యాత్మిక త్రిరత్నాలు పాటిస్తూ, పత్రి గారు చెప్పిన "పంచింది పెంచబడుతుంది" అనే విషయాన్ని పాటిస్తూ జ్ఞానాన్ని సంపాదిస్తూ, ఆ జ్ఞానాన్ని అందరికి పంచడానికి కృషిచేస్తున్నాం. అంటే మనమంతా ఈ నాలుగు పనులు చేస్తున్నాము, ఆచరిస్తున్నాము కానీ మన జ్ఞాన పరిధి ఎంత వరకు వచ్చింది అని తెలుసుకోవడానికి మేడమ్ బ్లావట్స్కీ బోధించినటువంటి కొన్ని సందేశాలు తెలుసుకుందాం.

ఆత్మ జ్ఞానం పొందిన వారి ప్రవర్తన ఎలా ఉంటుంది అన్నది, ఆవిడ చేసినటువంటి కొన్ని బోధలు బట్టి తెలుసుకుందాం. ఇలాంటి వారి బోధలు, సందేశాలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. మనం ఏ స్థితిలో ఉన్నామో, ఎంత వరకు ఎదిగాము, ఎంత జ్ఞానం సంపాదించుకున్నాం అన్నది మనకు అర్థం అవుతుంది.

# బ్లావెట్‌స్కీ జ్ఞాన సందేశాలు

1. తనదైనా పరులదైనా బాధ ఒక్కటే అని తెలుసుకుంటాడు. వాడికి ప్రపంచ బాధే తన బాధ అవుతుంది.
2. జంతు లక్షణాలను కలిగించే మాంసాహారం ముట్టడు, చెడు ఐస్కాంత తరంగాలను కలుగచేసే మద్యం సేవించడు.
3. బాహ్య ప్రభావాలకు లోనుకాడు, అంతరాన్ని బట్టే ప్రవర్తిస్తూ ఉంటాడు. (ఇతరులు ఏమనుకుంటారో అని చెయ్యాడు, తాను చేసేది సరైనదా? కాదా ? అన్నదే చూసుకుంటాడు.)
4. బాహ్య వర్తనం కంటే అంతర్ వర్తనం శక్తివంతంగా ఉంటుందని తెలుసుకున్నవాడు. (మనసు చెప్పినట్టు కాకుండా, అంతరాత్మ చెప్పినట్టు నడచుకుంటాడు.)
5. పిల్లలు, భార్య, భర్త, ఆత్మీయులపై ఉండే లోలోతుల్లోని ప్రేమలో కూడా ఏమాత్రం స్వార్థం కనిపించదు. అంటే పేగు బంధాలు, రక్తసంబంధాల విషయంలో స్వార్థం కనిపించదు. (ఈషణ త్రయం అంటే దారేషణ, ధనేషణ, పుత్రేషణ లేనివాడు అంటే వేటిమీద మమకారం లేనివాడు.)

శంకరాచార్యుల వారు కూడడా

**"కాతే కాంతా కస్తే పుత్రః**
**సంసారో యమ తీవ విచిత్రహః**
**కస్యత్వం కః కుత ఆయాతః**
**తత్వం చింతయా తదిహ భ్రాతః**

తా:- ఓయీ సోదరుడా! ఎవరు నీ భార్య? నీ పుత్రుడు ఎవరు? ఈ సంసారం అత్యంత విచిత్రమైనది. ఇంతకీ నీవు ఎవరికి చెందిన వాడివి? నువ్వు ఎక్కడి నుండి ఇక్కడికి వచ్చావు? ఈ తత్వ విచారణ చేస్తే, నీ భ్రాంతి, మొహాలు అన్నీ పటాపంచలవుతాయి.

6. దేహానికి, పరిసరాలకు ప్రాధాన్యం ఉండదు. (విషయ విరక్తి, ఆత్మ ఆసక్తి కలిగి ఉంటాడు.)

7. సామాన్య జీవితం తృప్తినివ్వదు. (భౌతిక జీవితంలో ఎన్ని విజయాలు సాధించినా తృప్తి ఉండదు.)

8. ఈ జీవితమే ఒక నాటకరంగం అనుకుంటాడు, తనది ఒక పాత్ర మాత్రమే అని భావిస్తాడు. (ఈ జీవితం ఒక స్వప్నం లాంటిది, నాటకం లాంటిది, నేను పాఠాలు నేర్చుకోవడం కోసమే వచ్చాను అని తెలుసుకున్నవాడు.)

9. సుఖాలు ఉన్న లేకపోయినా, శాంతి విశ్రాంతి ఉన్నా, లేకపోయినా లెక్కచేయడు. (తాను దేహం కాదు ఆత్మను అన్నది అనుభవ పూర్వకంగా తెలుసుకున్నవాడు)

10. తనకోసం కాక తాను నివసిస్తున్న ప్రపంచం కోసం జీవిస్తూ ఉంటాడు. (ఇతరులకు సేవ చేయడానికి ప్రాముఖ్యం ఇస్తాడు.)

11. ప్రాపంచికమైన కోరికలు, అధికారాలు, ప్రేమలు, బాధ్యతలు ఇలాంటి వాటిపై ఆసక్తి ఉండదు. ప్రాపంచికమైనవి అన్ని కూడా అశాశ్వతం, ఉండేవి కావు ఆత్మ అయిన మనకూడా రావు అనే విషయాన్ని తెలుసుకోవాలి.

12. తనకోసం కాక తాను నివసిస్తున్న ప్రపంచం కోసం జీవిస్తూ ఉంటాడు. (ఇతరులకు సేవ చేయడానికి ప్రాముఖ్యం ఇస్తాడు.

13. పరిసరాలను బట్టి ప్రవర్తించడు, అంతరాన్ని బట్టి ప్రవర్తిస్తాడు. (ఒంటరితనంకాదు, ఏకాంతవాసం చేస్తాడు.)

14. స్వ - పర భేదాలు, అసూయ- ద్వేషాలు సంపూర్ణంగా ఉండవు. (నేనే అంతా-అంతా నేనే అనే స్థితిలో ఉంటాడు.)

15. నేను అనే అహంకారం, నా వారు అనే మమకారం ఏమాత్రం ఉండదు. (నా – మాలు లేనివాడు)

16. తరతమ బేధాలు ఉండవు. ప్రతి మనిషి సమానమే, ప్రతి ప్రాణి ముఖ్యమే అని భావిస్తాడు, ప్రవర్తిస్తాడు. (అంతా ఒక్కటే అని తెలుసుకున్నవాడు.)

17. నైతిక బాధ్యత, సత్కార్యాలు ఆచరించడం, సరళ స్వభావంతో మంచి మనసు కలిగి ఉంటాడు. (ఆత్మ శేవలయందు ఆసక్తి కలిగి ఉంటాడు.)

18. వ్యక్తిత్వంలో తన తోటివారిని ప్రభావితం చేయగలుగుతాడు. (తన జ్ఞానం చేత అందరిలోని అజ్ఞానాన్ని తొలగిస్తాడు.)

19. దైవం అంటే భగవంతుడు అంటే ఆత్మను ఆశ్రయిస్తేనే జ్ఞాన వికాసం కలుగుతుందని తెలుసుకుంటాడు. (దైవం అంటే సత్యాన్నే ఆశ్రయించ మని అందరికి భోధిస్తాడు.)

20. హిప్నాటిజం, మెస్మరిజం, మ్యాగ్నెటిజం, వాండలిజం, బ్లాక్ మ్యాజిక్, యానిమల్ మ్యాజిక్ ఇలాంటి మంత్ర తంత్ర విద్యల పట్ల ఆసక్తి కనబరచడు, ఉన్నా ప్రదర్శించడు. (వాటన్నింటిని తన ఆత్మ ఉన్నతికి ఉపయోవించు కుంటాడు, గొప్పలకు పోడు)

ఇప్పుడు మేడమ్ బ్లావట్స్కీ చెప్పిన ఒక సందేశం వివరించుకుందాం.

**"ఆత్మ జ్ఞానం పొందినవారు తన కోసం కాక తాను నివసిస్తున్న ప్రపంచం కోసం జీవిస్తూ ఉంటారు".**

ఈ ఒక్క వాక్యంలో ఎంతో అర్థం నిమిడీకృతమై ఉంది

తన కోసం కాకుండా తాను నివసిస్తున్న ప్రపంచం అన్నారు ఇక్కడ, అంటే తన కోసం అంటే తాను ఒక్కడే కాదు తన భార్య/భర్త, పిల్లలు, బంధువులు, స్నేహితులు, తన సంపాదన, తాను చేసే పనులు ఇలా ఎన్నో.

ఇంకా కొంతమంది తమ పదవుల కోసం, పేరు ప్రఖ్యాతుల కోసం, తమ ఉన్నతి కోసం, తమ సుఖం కోసం, తమ గొప్పల కోసం, ఇలా ఎంతో

కష్టపడుతుంటారు. నిత్యము వారి జీవితంలో  ఎంతో సమయాన్ని వాటికొరకు వెచ్చిస్తుంటారు.

కానీ తనకున్న వనరులన్నీ అంటే  తన సమయాన్ని, తన ధనాన్ని, తన వాక్కుని, తన చేతులు, తన శక్తియుక్తులు అన్నీ తనకోసం అంటే తన శరీరం కోసం ఉపయోగించకుండా ప్రపంచం కోసం ఉపయోగించమని మేడమ్ చెప్పటం జరిగింది ఈ సందేశంలో.  తన కోసం కాకుండా తాను నివసిస్తున్న ప్రపంచం కోసం అంటే ఇక్కడ తనకోసం అనే పదం,  ప్రపంచం కోసం అనే పదం రెండు ఉన్నాయి.

జ్ఞానులు తమ సమయాన్ని తన లాభం కోసం కాకుండా ప్రపంచంలో ఉన్నవారి లాభం కోసం వినియోగిస్తారు, తన చుట్టూ ఉన్నవారి కోసమే జీవిస్తుంటారు. తన లాభం,  సుఖం,  ఆనందం కోసం కాకుండా,  ప్రపంచంలో ఉన్నవారి సుఖం కోసం,  వారి లాభం కోసం,  వారి ఆనందం కోసం జీవిస్తూ ఉంటారు.

ఇక్కడ చూస్తే అలా జీవించిన వారే గాంధీజీ.  అందుకే ఆయన మహాత్ముడు అయ్యాడు. మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ ఎందుకు మహాత్ముడయ్యాడు అంటే తన కోసం కాకుండా భారతదేశం కోసం, భారతదేశంలోని ప్రజలకోసం జీవించారు.

కానీ మనం ఇప్పుడు గాంధీజీ చేసిన పనుల కంటే గొప్ప పనులు చేస్తున్నాము. గాంధీగారు ఒక్క భారతదేశం గురించి ఆలోచించారు,  కానీ మన గురువుగారైన పత్రి గారు ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల గురించి, ఆ దేశాల్లో ఉన్న ప్రజల గురించి కాకుండా,  ప్రపంచంలో ఉన్న అన్ని జీవులు, జీవరాసుల కోసం ఆయన జీవించారు.  మరి ఎంత గొప్ప జీవితం ఆయనది. అహింస కొరకే ఆయన జీవితం అంకితం చేశారు.  అన్ని జీవుల మీద జరిగే హింస ఆపటానికి ఎంతో కృషి చేశారు.  ఆయన జీవితకాలమంతా ఎంతో

పాటు పడ్డారు.  ఆయన శక్తియుక్తులన్నీ దాని కోసమే ఉపయోగించారు.

ఇంకా మన గురువుగారైన పత్రి గారు అందరిని ఆత్మ జ్ఞానులను చేయాలని,  అందరూ మోక్షం పొందాలి అని,  అందరూ దుఃఖం నుండి బయట పడాలి అని,  అవిశ్రాంతంగా పనిచేశారు. రాత్రి పగలు కష్ట పడ్డారు తన సుఖాన్ని చూసుకోకుండా ప్రతిరోజూ జ్ఞానాన్ని బోధించటంకొరకు తిరుగుతూనే ఉండేవారు.

ఆయన జీవితమంతా ప్రపంచానికి అంకితం చేశారు .  సదానంద యోగి గారు పత్రి గారికి పరిచయం అయిన వెంటనే పత్రి గారు తన కుటుంబాన్ని, తన సుఖాన్ని, తన సంపాదనని, తన భోగభాగ్యాలను పట్టించుకోకుండా మనందరికీ జ్ఞానాన్ని బోధించడం కొరకే కృషిచేశారు.

మేడం బ్లావెట్స్కీ ఏమి చెప్పారో, అదే పత్రి గారు ఆచరించి చూపించారు. అలాగే  ఇప్పుడు నేను,  రాజ్యలక్ష్మీ అమ్మ పత్రి గారిని ఆదర్శంగా తీసుకొని, మా కుటుంబాన్ని ప్రక్కన పెట్టి, ప్రపంచం కోసం జీవిస్తున్నాము. మా సుఖం,  సంతోషం వదిలేసి అందరికోసం, అందరూ ఎదగాలి అని, ప్రతి ఒక్కరిని జ్ఞానవంతులుగా చేయాలి అని,  ప్రతిఒక్కరిని మా అంతటివారిని చేయాలి అని ప్రయత్నిస్తున్నాము.

సహజంగా లోకంలో బోధించే విషయంలో నాలుగు రకాల మార్గాలు ఉన్నాయి సామ,  దాన,  భేద,  దండోపాయాలు అనేవి.

పత్రి గారు అందరిని జ్ఞానవంతులుగా చేయడం కొరకు ఈ నాలుగు మార్గాలు ఉపయోగించేవారు.  కొంతమంది చెప్పగానే అర్థం చేసుకుంటారు, కొంతమంది గట్టిగా చెబితే వింటారు, కొంతమంది వారి తెలివితేటలతో అర్థం చేసుకుంటారు, కొంత మంది మంచిగా చెప్తే వింటారు. పత్రిగారు అలా చేయడం నేను గమనించాను.

అలాగే నేను, రాజ్యలక్ష్మి అమ్మ ఏదో రూపంలో అందరూ అర్థం

చేసుకునేలా చేసి అందరిని మా అంతటి వారిలా చేయాలని ఎంతో కృషి చేస్తున్నాము. మా కోసం కాకుండా ప్రపంచం కోసం జీవిస్తున్నాము.

సహజంగా అందరూ విదేశాలకు సరదా కోసం, వినోదం కోసం వెళతారు, కానీ నేను కానీ మేడమ్ కానీ అన్ని రాష్ట్రాలు, దేశాలు జ్ఞానాన్ని బోధించడం కోసం, జ్ఞానాన్ని పంచడం కోసం తిరుగుతున్నాము.

ఆత్మజ్ఞాని ఎప్పుడు ప్రపంచంలో ఉన్న అందరికీ సేవ చేయడం కొరకు పాటుపడుతూ ఉంటాడు.

సేవలు ఎన్నో రకాలు ఉంటాయి, అవి ఏమిటంటే : అందరిని జ్ఞానవంతులను చేయడం, బుద్ధిమంతులుగా మార్చడం. అహింసాయుతులుగా మార్చటం, సేవతత్పరులుగా మార్చటం, వారి ద్వారా 10మందికి లాభంకలిగించడం. ఇలాంటివన్నీ భగవత్సేవలే, ఆత్మసేవలే!

సేవ అంటే ఎదుటి వారికి అన్నీ సమకూర్చడం కాదు, వారిలో మార్పు తేవటం, వారిని ఒక మహాత్ముడిగా, ఒక యోగిగా, ఒక యోగీశ్వరూడిగా తయారు చేయడం. వీరు ఎలా జీవిస్తారో అలా జీవించేటట్టు తయారు చేయటం.

నేను, రాజ్యలక్ష్మీ అమ్మ మీ అందరినీ అలా తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నాము. మా కోసం కాకుండా ప్రపంచం కోసం చేస్తున్నాము. అలా జీవించేవారు చివరి జన్మలకు వచ్చినట్లే, మోక్షానికి దగ్గరకు అయినట్లే.

కానీ మీరందరూ మీ సంసార బాధ్యతలు చూసుకుంటూ, పిల్లల బాధ్యతలను చూసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. మరి మీరు మోక్షాన్ని పొందేది ఎప్పుడు? ఈ జన్మలోనే ఇలాంటి పనులు చేసి మరు జన్మలు తగ్గించుకోవాలి.

కానీ బాధ్యతలన్నీ ఎలా అనే సందేహం మీకు కలుగుతుంది. కానీ మీరు మీ సంసారపరమైన అవసరాలను చూసుకుంటూ, కనీసం మీ ఖాళీ

సమయాన్ని ప్రపంచం కోసం వినియోగించాలి.  అలా ఎప్పుడైతే ఉండగలిగారో మీ చిత్తశుద్ధికి,  నిస్వార్థ బుద్ధికి,  ప్రకృతి మీకు అనుకూలమైన వాతావరణం మీ జీవితంలో కల్పిస్తుంది.  అంటే మిరకిల్‌లా మీకు ప్రకృతి సహకారం అందుతుంది.

భీమవరంలో ప్రతినెలా 1 , 2 , 3 తేదీలలో ఆత్మజ్ఞాన శిక్షణ తరగతులు జరుగుతాయి. ఆ మూడు రోజులు అక్కడ ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకుంటారు,  ధ్యానాన్ని చేస్తారు. కానీ అక్కడికి వెళ్ళాలంటే కొంత మంది ఇంట్లో పర్మిషన్ లేక వెళ్లలేకపోతున్నారు.  అలాంటి వారు ఏమనుకోవాలి అంటే “ నేను వెళ్ళేది జ్ఞానాన్ని సంపాదించుకోవటం కోసం”  అని ఎప్పుడైతే కాన్ఫిడెంట్‌గా ఉంటారో అప్పుడు ప్రకృతి వారికి తప్పకుండా సహకారం అందిస్తుంది.

అలాగే ప్రతి రోజు మార్నింగ్ జూమ్ ఫాలో అవుతూ ఉంటే మీలో ఎంతో మార్పు వస్తుంది. ఎప్పుడూ మాకు టైం లేదు అనుకోకూడదు. మీకున్న టైమ్‌ని కచ్చితంగా ఉపయోగించుకోవాలి.  మీకు తెలిసిన మంచి విషయాలను అందరుకు పంచాలి.  గురువులు చెప్పే జ్ఞానాన్ని శ్రద్ధతో వినాలి.

మేడమ్ బ్లావట్‌స్కీ చెప్పినట్లు ఆత్మ జ్ఞానం పొందినవారు తన కోసం కాక,  తాను నివసిస్తున్న ప్రపంచం కోసం జీవిస్తూ ఉంటారు అని చెప్పడం జరిగింది.  మనం అందరం కూడా అలానే జీవిస్తూ  జ్ఞానాన్ని నేర్చుకుందాం, చనిపోయిన తర్వాత ఉండే భవిష్యత్ ఆనందకరంగా చేసుకుందాం.

“అజ్ఞానం నుండి బయటపడినవాడు ప్రపంచం కోసం బతుకుతాడు. అజ్ఞానంలో ఉన్నవాడు తన కోసం తాను బ్రతుకుతాడు. గుర్తుంచుకోండి లోకం కోసం పాటు పడితే లోకేశ్వరుడు మీ కోసం పాటు పడతాడు”.

మీరు ప్రపంచం కోసం చూసుకుంటే పరమేశ్వరుడు మిమ్మల్ని చూసుకుంటాడు.  ఎందుకంటే ప్రపంచమే ఆయన కాబట్టి, ఆయన కోసం

మీరు జీవించినప్పుడు మిమ్మల్ని ఆయన చూసుకుంటాడు. మీ ప్రయత్నమే లేకుండా అంతా అనుకూలంగా మారిపోతుంది. ఎలాగంటే వెతకబోయిన తీగ కాలికి తగిలినట్టు, మీ పనులన్నీ అయిపోతాయి.

అందుకే మీరు ప్రతి రోజు మీ ఖాళీ సమయాన్ని ఈ జ్ఞానమార్గంలో ఉపయోగించాలి.

పత్రి గారు చెప్పిన ఈ నాలుగు పనులు చేసినప్పుడు మీకు తెలియకుండానే మీ జ్ఞానం పెరుగుతుంది అలా జ్ఞానం పెరిగే కొద్దీ ప్రకృతి మీకు అన్నీ స్ఫురింప చేస్తుంది అంటే ఎవరు మీకు చెప్పనవసరం లేదు. అదే ప్రకృతి సహకారం.

అందుచేత మీ ఉద్దేశం మీ పనులు మీమాటలు అన్ని లోక కళ్యాణం కోసం ఉన్నప్పుడు ఆపై లోకవాసులు మీకు సహకరిస్తారు.

# మూడోరకం భవిష్యత్తు

మానవులకు మూడు రకాల భవిష్యత్తులు ఉన్నాయి అని తెలుసుకున్నాము. మూడో రకం భవిష్యత్తు అయిన మరుజన్మ జీవిత భవిష్యత్తు బాగుండాలి అంటే ప్రస్తుత జీవితంలో మీరు యోగికావాలి అని చెప్పుకున్నాం. మరి ఎవరు యోగి?

అంటే యోగాన్ని అభ్యసించే వాడే యోగి కాగలరు. యోగమంటే పతంజలి మహర్షి "యోగ: చిత్తవృత్తి నిరోధః" అని స్పష్టంగా చెప్పడం జరిగింది

అంటే చిత్తవృత్తులు నిరోధించుకున్నవారే యోగి అవ్వగలరు అని తెలుసుకోవాలి. ఇక్కడ చిత్తవృత్తులు అంటే ఏమిటో కూడా తెలుసుకుందాం.

మానవుడి మనస్సును నాలుగు భాగాలుగా చెప్పవచ్చు. 1) మనసు, 2) బుద్ధి, 3) చిత్తం, 4) అహంకారం అని. మనసు అనేది సంకల్ప వికల్పాలను చేస్తుంది, బుద్ధి వాటిని నిర్ణయిస్తుంది, చిత్తం నిరంతరం ఆలోచనలు చేస్తుంది, నేను, నాది అనేది అహంకారం.

చిత్తం యొక్క వృత్తులు నిరోధించాలి అంటే ఒక్కటే మార్గం. అదే పత్రి గారు మనకు బోధించిన "శ్వాస మీద ధ్యాస ధ్యానం", అలా ఎవరైతే నిరంతరం ధ్యానం చేసి చిత్తం యొక్కపనులు అంటే ఆలోచనలు లేకుండా చేసుకోగలరో! వారే యోగి కాగలరు.

ఇక్కడ మనం చిత్తం గురించి కొంచెం తెలుసుకుందాం.

పత్రిగారు ఒక సందర్భంలో అక్కడ ఉన్న వారందరిని... మనసులోని నాలుగు భాగాలలో ఎక్కువ నష్టం కలిగించేది ఏది? అని ప్రశ్నించారు. ఎవ్వరూ సరైన సమాధానం చెప్పలేకపోయారు. కాసేపు ఆగి పత్రిగారే దానికి సమాధానం చెప్పారు. ఆయన ఏమన్నారంటే? "మనకు ఎక్కువ నష్టం కలిగించేది, నిరంతరం ఆలోచించే చిత్తమే" అని పత్రి గారు చెప్పడం జరిగింది.

ఎందుచేత చిత్తం వలన ఎక్కువ నష్టం కలుగుతుంది అంటే? కాళీ దొరికితే చాలు చిత్తం ఆలోచిస్తూ ఉండటం వలన మీరు ఎక్కువ శక్తిని కోల్పోతారు, శక్తి హీనులు అవుతారు.

ఎందుచేతనంటే మానవునిలో ఉన్న అన్ని ఇంద్రియాల కంటే అంతర్ ఇంద్రియమైన చిత్తం ఆలోచించడం వల్లనే ఎక్కువ శక్తి మానవుడు కోల్పోతున్నాడు.

శక్తి ఉన్న మానవుడు చేసే పనులు చాలా గొప్పగా ఉంటాయి, గొప్పవాడిగా జీవిస్తాడు. శక్తి లేని మానవుడు చేసే పనులు సామాన్యంగా ఉంటాయి, సామాన్యుడిగా జీవిస్తాడు. దీన్ని బట్టి ఎక్కువ నష్టం కలిగించేది చిత్తం అని చెప్పవచ్చు.

"శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేసి శక్తిని పెంచుకున్నవారు ఎటువంటి కష్టం, నష్టం వచ్చినా తట్టుకొని నిలబడగలరు.

మనమందరం "శ్వాస మీద ధ్యాస" పెట్టి ధ్యానం చేయడం వల్ల ఆత్మతో ఉంటాము. ఆత్మ అంటే భగవంతుడు. అంటే మీరు రోజులో రెండు నుండి మూడు గంటలు "శ్వాస మీద ధ్యాస" ధ్యానం ద్వారా భగవంతుని మీద దృష్టి పెడితే ఆ భగవంతుడిని పొందగలరు, దుఃఖం నుంచి బయట పడగలరు, అపారమైన శక్తిని పొందగలరు.

అలాశక్తిని పొందినవారు ధ్యానానికి ఎక్కువ సమయం కేటాయించ గలరు. అందుకే మీరు సృష్టిలో ఉన్న వాటికి ఆకర్షితులు కాకుండా ఆత్మ అంటే భగవంతుడి మీద దృష్టి పెట్టగలిగినప్పుడు మీరు ఎంతో శక్తివంతులు అవుతారు.

మ్యూజిక్ పెట్టి చేసే ధ్యానంలో మనసు పనిచేస్తుంది, అంటే నీ చిత్తం ఆత్మపై కాకుండా మ్యూజిక్ పైన దృష్టి పెడుతుంది, అప్పుడు మీరు మీ శక్తిని కోల్పోతారు ధ్యానస్థితిలో ఎక్కువ సమయం ఉండలేరు.

శక్తిని పెంచుకోవటం వలన మీరు ఎన్నో లాభాలు పొంద గలుగుతారు.

1. గొప్ప పనులు చేయగలరు, గొప్పవాడిగా జీవించగలరు.
2. వర్తమానంలో జీవించగలరు.
3. అనుకున్నది ఆచరించగలరు.
4. బద్ధకాన్ని, సోమరితనాన్ని వదిలి వేస్తారు.
5. ప్రేమతత్వంతో జీవిస్తారు.

ఉదాహరణకు మన పురాణాల్లో తీసుకుంటే దధీచి మహర్షి యొక్క శరీరం లోని ఎముకలు ఎంతో శక్తివంతమైనవి, ధృడమైనవి ఎందుకంటే ఆయనకు వున్న అపారమైన శక్తి వలన.

దేవతలు, రాక్షసులను ఓడించడానికి బ్రహ్మ ఇచ్చిన సలహా మేరకు దధీచి మహర్షి దగ్గరకు వెళ్ళి ఆయన శరీరంలోని ఎముకలను లోకకళ్యాణం కోసం అడిగారు. అలా దధీచి మహర్షి ఎముకలతో విశ్వకర్మ సహాయంతో వజ్రాయుధం తయారు చేయించుకుని దేవతలు, ఇంద్రుడితో కలిసి రాక్షసులను జయించారు.

ఇక్కడ మనం గమనిస్తే దధీచి మహర్షి యొక్క ధ్యానశక్తి వల్లనే ఆయన ఎముకలు అంత దృఢంగా ఉన్నాయి. ఆయన శక్తి ఎంతో గొప్పది అని అర్థమవుతోంది.

అందుకే పత్రి గారు శరీరాన్ని శక్తివంతం చేసుకోమన్నారు. శ క్తి అనేది విశ్వమంతా వ్యాపించి ఉంది అదే విష్ణుతత్వం, ఆత్మతత్వం. దానినే శక్తి లేదా చైతన్యం అంటారు, అదే సత్యం.

శక్తిని పొందలేని వాడు నిర్వీర్యుడు అవుతాడు, యోగాన్ని అభ్యసించి అపారమైన శక్తిని పొందినవాడే గొప్ప యోగి.

భూమ్మీద ఉన్న అందరి కంటే యోగి గొప్పవాడు, అందుకే యోగివికా

అని అర్జునునకు భగవద్గీతలో శ్రీ కృష్ణ భగవానులవారు ఈ శ్లోకం ద్వారా చెప్పారు.

**శ్లో॥ తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।**
**కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మాద్యోగీ భావార్జున॥ (భ.గీ.6-46)**

తా:- తాపసి అంటే జపతపాలు చేసే వారికన్నా యోగి గొప్పవాడు. జ్ఞాని అంటే పండిత జ్ఞాని, పుస్తకాల ద్వారా నేర్చుకున్న జ్ఞానాన్ని ప్రవచనాల ద్వారా అందరికి బోధించేవారి కన్న యోగి గొప్పవాడు. కర్మలు అంటే నిత్యనైమిత్తిక కర్మలు, యజ్ఞయాగాది కర్మలు చేసేవారికన్నా యోగి గొప్పవాడు, కాబట్టి అర్జునా ధ్యానయోగివికా! అని శ్రీ కృష్ణ భగవానులువారు అర్జునుడికి చెప్పడం జరిగింది.

అర్జునుడు అస్త్ర శస్త్రాలు కలవాడు, యుద్ధ నైపుణ్యం కలవాడు కానీ ఆత్మ శక్తి లేదు. అందుకే అర్జునుడిని యోగివికా! అన్నారు శ్రీకృష్ణ భగవానుడు.

శ్రీ కృష్ణ భగవానుల వారి ద్వారా మీరు అర్థం చేసుకోవలసింది "శ్వాస మీద ధ్యాస" పెట్టి తీవ్రంగా ధ్యానం చేయడం వల్ల మీలోని చిత్తవృత్తులను నిరోధించగలరు, తద్వారా ఈ జన్మలోనే ఎంతో శక్తిని సంపాదించుకొని మీ భవిష్యత్తు జన్మను ఎంతో వైభవంగా, గొప్పగా చేసుకోగలరు.

అలా మీరందరూ "పతంజలి మహర్షి" చెప్పినట్లు చిత్తవృత్తులను నిరోధించికొని ఈ జన్మలోనే యోగులు అవ్వాలి. యోగి చూడటానికి సామాన్యంగా ఉంటాడు కానీ ఎంతో శక్తివంతుడు, గొప్పవాడు.

కానీ యోగాన్ని అభ్యసించేవారు తన అభ్యాసాన్ని పూర్తి చేయకుండా మరణిస్తే ఏం జరుగుతుంది? అని అర్జునుడు శ్రీకృష్ణుల వారిని అడిగినప్పుడు శ్రీకృష్ణులవారు చెప్పినటువంటి సమాధానం ఇప్పుడు తెలుసుకుందాం.

**శ్లో: ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శ్వాతీ స్సమాః ।**
**శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టో భిజాయతే॥**
**(భ.గీ.6-41)**

**శ్లో: అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।**
**ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్॥ (భ.గీ.6-42)**

తా: అలాంటి 'యోగ భ్రష్టుడు' అంటే యోగసాధన పూర్తికాకుండా మధ్యలో శరీరం వదిలినవాడు మరణానంతరం పుణ్యాత్ముల లోకాన్ని పొంది, అక్కడ అనేక సంవత్సరములు గడిపి, తరువాత పరిశుద్ధులైనట్టి శ్రీమంతుల యొక్క గృహమందు పుట్టుచున్నాడు.

లేదా జ్ఞాన వంతులగు యోగుల యొక్క వంశమందు జన్మించు చున్నాడు. ఇలాంటి జన్మ లోకమున లభించడం మహాదుర్లభం.

అందుచేత చావు అన్నది యోగాభ్యాసము చేసే వారికి నష్టం కలిగించదు, మరణం కూడా యోగికి లాభమే చేకూరుస్తుంది. అందుకే మరణానంతరం పొందే ఇంకొక జన్మ కూడా లాభం కలగాలంటే యోగాన్ని అభ్యసించాలని మనం చెప్పుకోవడం జరిగింది.

ఈ రకంగా ఎవరైతే ఈ జన్మలో ఉండే భవిష్యత్తు జీవితం బాగుండాలంటే బుద్ధి వికసింప చేసుకోవాలి. అలాగే మరణించిన తర్వాత ఉండే జీవిత భవిష్యత్తు బాగుండాలంటే ఈజన్మలోనే జ్ఞానాన్ని సంపాదించు కోవాలి. అలాగే తర్వాత పొందే జన్మలోని భవిష్యత్తు బాగుండాలంటే యోగి కావడం కోసం ఈ జన్మలోనే ప్రయత్నించాలి అని మనం చెప్పుకోవడం జరిగింది.

## "హంసకు మానస సరోవరం" లభిస్తే చిన్న చిన్న చెరువుల వైపు ఎందుకు చూస్తుంది?

అలాగే మానవునకు ' ఈశ్వరుడు' (ఆత్మ) లభిస్తే మిగతా వాటి వైపు ఎందుకు చూస్తాడు? ఆ మత్తులోనే ఉంటాడు.

"హంస"కి మానస సరోవరం లాంటి 'సరోవరం' లభిస్తే దానికి 'చెరువులు' ఎందుకు?

మరి 'చెరువులు' ఎక్కడ? ' మానస సరోవరం' ఎక్కడ!

'మానస సరోవరంలో ' ఉన్న నీళ్ళకి మన ఫిల్టర్ వాటర్ కూడా సరిపోదు.

అక్కడ చూస్తే కనుక నీరు కనిపించదు, 'అడుగే' కనిపిస్తుంది. "మానస సరోవరంలో నీళ్లు అంత ప్యూరిటీగా ఉంటాయి".

'హంసకి' కావాల్సిన ముత్యాలాంటివన్నీ అక్కడే దొరుకుతాయి. అందుచేత 'హంసకి' మానస సరోవరం లభిస్తే చిన్న చిన్న చెరువుల వంక చూడదు.

మానవుడికి ఈశ్వరుడు అంటే ' భగవంతుడు'. అంటే 'ఆత్మ 'లభిస్తే ఇంక ఈ ప్రపంచంలో దేని వంక చూస్తాడు? ఆ మత్తులోనే ఉంటాడు, బయటకి రాడు. దీనినే 'సమాధి స్థితి' అంటారు. "సమాధి స్థితి అంటే భగవంతుడిని పొందిన స్థితి."

"భగవంతుడి యొక్క స్వరూపం ఆనందం". మీరు 'ఆనందం' అన్నమాట విన్నారు, కానీ! ఆ 'ఆనందాన్ని' ఎప్పుడూ అనుభూతి చెంది ఉండరు.

మానవులు అనుభవించగలిగినవి మూడు ఉన్నాయి. 1) సుఖము, 2) సంతోషము 3) ఆనందము.

"మానవులు సుఖసంతోషాలు రెండు పొందగలరు". వాటితోటే 'తృప్తి'

చెందుతున్నారు. కానీ "ఆనందం" పొందరు, పొందలేరు కూడా! కానీ, దాని కోసం ప్రయత్నిస్తే... పొందవచ్చు.

"సుఖము శరీరానికి సంబంధించినది, సంతోషము మనస్సుకి సంబంధించినది, ఆనందం ఆత్మకు సంబంధించినది".

మానవులకు ఐదు రకాల 'జ్ఞానేంద్రియాలు' ఉన్నాయి.

1) కళ్ళు, 2) చెవులు, 3) ముక్కు, 4) చర్మం, 5) నాలుక.

ఈ 'జ్ఞానేంద్రియాల' ద్వారా మనస్సుకి 'తృప్తి' కలిగితే దానిని "సుఖము"అంటారు.

ఉదా: మీరు భోజనం చాలా రుచిగా ఉంది అని ఎక్కువగా కడుపునిండా తినేశారు అప్పుడు మీరు "ఎంతో సుఖంగా ఉంది" అంటారు.

అలాగే మంచి సినిమా చూడటం కళ్ళకి సుఖం, మంచి సంగీతం చెవులకి సుఖం, మంచి సువాసనలు ముక్కుకి సుఖం, చల్లటి ఏసీ గాలి చర్మానికి సుఖం.

ఇలాంటి 'సుఖాలు' ఎన్నో పొందాలని మానవుడు డబ్బు సంపాదించి, ఇవన్నీ ఏర్పాటు చేసుకుంటున్నాడు. "రాత్రి పగలు" కష్టపడి డబ్బు సంపాదిస్తారు. ఇల్లు కడతారు, డెకరేషన్లు చేస్తారు, రూమ్ అంతా క్లాస్ గా తయారు చేస్తారు, ఏసీ పెడతారు, లావు పరుపుతో బెడ్ తయారు చేసుకుంటారు, లోపల అన్ని సౌకర్యాలు పెట్టుకుంటారు, టీవీ ఆన్ చేసి, రిమోట్ చేతిలో పట్టుకొని అబ్బా ఏం "సుఖం" అంటారు.

ఇలాంటి 'సుఖం' కోసమే కదా! తిప్పలు పడుతున్నారు... 'సుఖం' ఉంటే చాలు అనుకుంటారు. కానీ! ఎంత 'సుఖం' ఉన్నా ఏదైనా "విచారం"కలిగితే? 'సుఖం' ఉన్నా లేనట్టే లెక్క!

అన్నీ వేసుకుని పడుకున్నా, మైగ్రేన్ తలనొప్పి ఉన్న వాడికి నిద్ర పట్టి చావదే! అప్పుడు వాడు ఇన్ని ఉంటే మటుకు ఉపయోగం ఏమిటి? ఈ

తలనొప్పి లేకుంటే! బాగుండేది అనుకుంటాడు.

వాడికి చెట్టు కింద హాయిగా నిద్రపోయే వాడిని! చూస్తే "నాకంటే వాడే అదృష్టవంతుడు" అనిపిస్తుంది. ఒంట్లో షుగర్ ఉన్నవాడు, ఇంట్లో స్వీట్స్ ఉన్నా తినలేడు. 'దీని అర్థం ఉన్నా కానీ సుఖపడలేరు'.

మానవుడికి ఎన్నో,'కోరికలు' ఉంటాయి. 'కోరికలు' దేనికి సంబంధించినవి అంటే? "కోరికలు మనస్సుకి సంబంధించినవి".

పెళ్లి చేస్తే 'సంతోషం', ఇల్లు కడితే 'సంతోషం', వగైరా వగైరా. "సంతోషము తాత్కాలికమే, సుఖము తాత్కాలికమే".

ఉదా: ఒక పిల్లవాడు ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యాడు. ఆ సంతోషంలో ఎగిరి గంతేసి, స్వీట్లు పంచి పెట్టి, "చాలా సంతోషంగా ఉంది" అని చెప్తాడు. కానీ తర్వాత వాడు అప్లై చేసిన కాలేజ్ లో సీట్ రాకపోతే ఆ 'సంతోషం' ఆవిరైపోతుంది.

"సుఖము, సంతోషము" రెండు 'శరీరానికి', 'మనస్సుకి' సంబంధిం చినవి. "ఆనందం మాత్రమే ఆత్మకు సంబంధించినది". మానవుడికి "సుఖ సంతోషాలు" చాలా ఉన్నాయి.

కానీ ఒక్క సందర్భంలో మాత్రమే మానవుడు 'ఆనందం' పొందగలుగుతాడు.

ఆ "ఆనందం" అనిర్వచనమైనది. అది అనుభవించాల్సిందే తప్ప... చెప్పే సాధ్యం కానంత గొప్పది.

అది స్త్రీ, పురుషుడు సంభోగించినప్పుడు పొందుతారు, కానీ ఆ 'ఆనందం' క్షణకాలం మాత్రమే ఉంటుంది, 'శాశ్వతంగా' ఉండదు. తర్వాత అంతా మామూలే!

మానవుడు ఎటు వెతికినా, ఏది వెతికినా, ఎందులో వెతికినా, ఏదీ 'తృప్తిని' ఇవ్వదు. సైకిల్ ఉన్నవాడు బైక్ కావాలంటాడు, బైక్ ఉన్నవాడు కార్

కావాలంటాడు, కార్ ఉన్నవాడు పెద్ద కార్ కావాలంటాడు, పెద్ద కారు ఉన్నవాడు, తలోఒక కారు కావాలంటాడు, ఇల్లు కావాలి అంటారు, మేడ కావాలంటారు, బంగ్లా కావాలంటారు, ఇలా ఎన్ని పొందిన... సంతృప్తి ఉండదు.

'హంసకి' ఎన్ని చెరువులు తిరిగిన 'సంతృప్తి' ఉండదు. కానీ దానికి "మానస సరోవరం" దొరికితే ' సంతృప్తి'.

అప్పుడు 'హంస' అక్కడి నుంచి కదలదు, దేని వంక చూడదు. హంసలాగే మానవుడు కూడా ఎన్ని రకాల "సుఖాలు, సంతోషాలు, ఆనందాలు" పొందినా కూడా ' సంతృప్తి' ఉండదు.

మానవుడికి కనుక ఆ 'భగవంతుడు' లభించినట్లయితే, పొందినట్లయితే.... ఆ "ఆనందం అంతులేనిది, అనిర్వచనమైనది"!

"రమణ మహర్షి" గారు అదే 'ఆనందాన్ని' పొందారు. 'అరుణచలం' లోని శివాలయం కింద రమణ మహర్షి కూర్చున్నారు, మెల్లిగా "సమాధి స్థితిలోకి" వెళ్లిపోయారు.

ఎందుకంటే? భగవంతుడితో ఉన్నప్పుడు, 'ఆనందాన్ని' అనుభూతి చెందుతున్నప్పుడు... ఇంక ఏమీ అక్కరలేదు. జీవితంలో ఎన్ని పొందిన ఈ 'ఆనందనికి' అవి ఎమి పనికిరావు .

"రమణ మహర్షి" సమాధి స్థితిలో ఉన్నప్పుడు ఆయనకి 'చదలు' కూడా పట్టాయి. కానీ ఆయన 'ఆనందంలో ' ఉండటం వల్ల... ఇవి ఏమీ ఆయనకి కనిపించలేదు, నొప్పి అనిపించలేదు.

తర్వాత ఎప్పుడో ఎవరో చూసి ఏంటి? ఈయన ఇలా ఉండి పోయాడు, అని వాటిని దులిపి ఆయన్ని మామూలు స్థితికి తీసుకురావడానికి చాలా కష్టపడ్డారట!

ఆయన అసలైన 'ఆనందాన్ని' అనుభవించారు. ఇంకేం కావాలి?

సూటు, బూటు, ఏసి, బిల్డింగ్, కారు లేవు అయినా... అసలైన ' ఆనందాన్ని' పొందారు.

మనమంతా ఎన్నో జన్మల నుంచి వస్తున్నాము, ఇంకా అన్వేషిస్తున్నాము. ఎందుకంటే మనకి అసలైన 'ఆనందం' లభించలేదు, ఆ 'ఆనందాన్ని' రుచి చూస్తే వదలలేరు.

"ధ్యానస్థితిలో" ఉన్నవారికి ఏమీ అవసరం లేదు. కారణం ఆ స్థితిలో ఉన్నవారికి అపారమైన 'శక్తి' వస్తుంది.

ఈ శరీరాన్ని నడిపించే 'శక్తిని' అంతులేకుండా పొందుతూ ఉంటారు. 'ధ్యానం' చేస్తే అంత "శక్తి" వస్తుంది అన్న సంగతి మనకు తెలియదు. అందుకే, భోజనం చేస్తాం కానీ! అందులో లభించేది చాలా తక్కువ శక్తి.

గుర్తుంచుకోండి "ధ్యానం చేయడం అంటే సారాన్ని తీసుకోవడం". భోజనం చేయడం అంటే ? పిప్పిని వదిలి కొద్దిపాటి సారాన్ని గ్రహించడం. ఈ విషయం అర్థమైతే ' ధ్యానాన్ని' వదిలిపెట్టమన్నా... వదిలిపెట్టరు.

'ధ్యానంలో' ఉండిపోయిన వారికి కాల కృత్యాలు లాంటివి అవసరం లేవు. ఏ 'శక్తి' అయితే శరీరంలోని సుమారు 200 క్రియలు నడిపిస్తుందో, ఇంద్రియాలు పనిచేయడానికి ఉపయోగపడుతుందో, శరీరం పనిచేయడానికి ఉపయోగపడుతుందో....ఆ శక్తినే మీరు ' ధ్యానం' ద్వారా తీసుకుంటారు.

"ముమ్మిడివరం బాలయోగిని" తీసుకున్నట్లయితే 40 ఏళ్ల నుంచి కూర్చున్న వారు లేవకుండా కూర్చున్నాడు. ఆయన్ని చూస్తే రోజు నాలుగు పూటలు తిన్నవాడిగా పుష్టిగా ఉంటాడు.

"హంసకి మానస సరోవరం" దొరికినట్టు వీరికి ' భగవంతుడు' దొరికాడు. ఇంకేం కావాలి? ఇంకో 100 జన్మలెత్తినా చివరికి పొందవలసింది ఆ భగవంతుడినే.

"మానస సరోవరం" దొరికేంతవరకు 'హంస' వెతుకుతూనే

ఉంటుంది. అది దొరికాక దానికి ఇంకేం అవసరం లేదు.

'భగవంతుడు' దొరికితే మానవుడికి ఇంకేం కావాలి?

"ఆ భగవంతుడే ఆత్మ". ఆ "ఆత్మ"ను పొందడానికే మనం చేసే ఈ "శ్వాస మీద ధ్యాస ధ్యానం".

'ధ్యానం' రోగాల కోసం కాదు, లాభాల కోసం కాదు, అనుభవాల కోసం కాదు.' ధ్యానం' ఎందుకంటే?

'ధ్యానం' చేసేది భగవంతుడిని పొందడానికి.జ ఇక వారికి ' జన్మలు' ఉండవు, 'దుఃఖం' ఉండదు, ఏమీ ఉండదు. ధ్యానం చేస్తే అలా చేయాలి.

'హంస' మానస సరోవరంతో ఎలా 'తృప్తి' పడుతుందో... మనం 'ధ్యానం'లో ఆ "ఆనందానుభూతి" పొందిన తర్వాత 'తృప్తి' పడాలి.

"సమాధి స్థితికి" వెళ్లేంతవరకు జన్మలు తీసుకుంటూనే ఉంటారు. కాస్త 'శ్రద్ధ' పెడితే చాలు ఎన్నో జన్మలు అవసరం లేదు, ఇదే ఆఖరి జన్మ అవుతుంది.

"సుఖాలు, సంతోషాలు" ఎందుకు? ఆ "ఆనందం" ముందు ఇవన్నీ బలాదూర్... 'సంపదలు, డబ్బు' అన్నీ ఉంటాయి అంటే? అన్నీ వదిలేయాల్సిందే! కానీ వాటిని చూసి మురిసిపోతారు...

వాటికోసం 'తప్పులు' చేస్తారు, జీవితమంతా వాటి కోసమే వెచ్చిస్తారు...... కానీ ఆ ' భగవంతుడి' కోసం కొంచెం కూడా వెచ్చించరే!

# బ్లాక్స్ అంటే ఏమిటి?

బ్లాక్ అంటే అడ్డు ఆటంకం. సహజంగా సాఫీగా సాగే మార్గంలో ఏదైనా ఆటంకం ఏర్పడితే దానిని బ్లాక్ అంటారు. చూడండి నీళ్ల పైపు నుండి నీళ్లు మామూలుగా వస్తున్నప్పుడు, సడన్ గా నీళ్లు ఆగిపోతే, వెంటనే నీళ్ల పైపులో ఎక్కడో బ్లాక్ అయ్యింది అని అంటాం. మరల సాఫీగా నీరు రావడానికి ఆ ఆటంకం తొలగించడం కాని, దానికి ప్రత్యామ్నాయంగా వేరొక ఏర్పాటు కాని చేస్తాం.

అలాగే సాఫీగా ప్రయాణం చేసే రోడ్డులో వర్షం వల్ల కాని, గాలి వల్ల కాని చెట్లు పడినప్పుడు, ఆ రోడ్డు బ్లాక్ అవుతుంది. అప్పుడు అందరూ ఆ రోడ్డు బ్లాక్ అయింది అంటారు. అప్పుడు జెసిబి తో ఆ బ్లాక్ ని తొలగిస్తారు. అప్పుడు ఆ ప్రయాణం సాఫీగా సాగుతుంది.

అలాగే సాఫీగా సాగే జీవితంలో అంటే సుఖంగా, సంతోషంగా, సరదాగా సాగే జీవితంలో ఏదైనా ఇబ్బంది కలిగితే అంటే రోగం కాని, కష్టం కాని, సమస్య కాని వస్తే సంతోషంగా సాగే జీవితానికి ఆటంకం ఏర్పడుతుంది. అలాంటి ఆటంకాన్నే బ్లాక్ అని అంటారు.

మరి జీవితంలో ఈ బ్లాక్స్ ఎందుకు ఏర్పడతాయి? అంటే కొన్ని అపోహల వల్ల. ఈ అపోహలవల్ల ఒకటి చేయడానికి ఇంకొకటి చేస్తారు, చేయకూడనివి చేస్తారు. అందుచేత జీవితంలో అనుకున్న ఫలితాలు పొందలేరు, కష్టాలు వస్తాయి, జీవితం సాఫీగాసాగదు.

మరి జీవితంలో కష్టాలు రాకూడదంటే? అంటే బ్లాక్స్ ఏర్పడ కూడదంటే? అపోహలు తొలగిపోవాలి. ఈ అపోహలు తొలగిపోతే చెయ్య వలసిందే చేస్తారు, అప్పుడు జీవితం సాఫీగా సాగుతుంది, ఆధ్యాత్మిక పురోగతి కూడా కలుగుతుంది.

అందుచేత మానవులందరికీ ప్రాపంచిక జీవితంలో కాని, ఆధ్యాత్మిక మార్గంలో కాని కలిగే కొన్ని అపోహలు అంటే బ్లాక్స్ ఏమిటో తెలుసుకుందాం.

## అధ్యాత్మికంలో అపోహలు

1. తాను ఆత్మ అయినా దేహమే నేను అనే అపోహ.

2. ఆత్మ దేవుడు అయినా విగ్రహం దేవుడు అనే అపోహ.

3. దేవుడు గుడిలోనే ఉంటాడు అనే అపోహ.

4. మంచి పనులు చేస్తే మంచి జరుగుతుంది, కానీ పూజలు, ప్రార్థనలు, నమాజ్ చేస్తేనే మంచి జరుగుతుందనే అపోహ.

5. తాను ఆత్మ అయినప్పుడు, ఆత్మ దైవం అయినప్పుడు, తానే దేవుడు కదా? ఈ సత్యమే అహం బ్రహ్మాస్మి అని వేదాలలో చెప్పినా, నేను మానవుణ్ణి, దైవం వేరే ఉంటాడు అనే అపోహ.

6. తానే కాదు అంతా ఒకటే చైతన్యం, ఓకే భగవంతుని నుంచి సృష్టింపబడినా, నేను, నా కుటుంబం తప్ప మిగిలిన వారందరూ వేరు వేరు అనే అపోహ.

7. అంతా ఓకే దైవం యొక్క రూపాలైనా వారు వేరే కుటుంబం, వేరే కులం, వేరే మతం, వేరే ప్రాంతం, వేరే దేశం వారు అనే అపోహ.

8. అంతా ఒకే దైవం యొక్క రూపాలు అంటే " సర్వం ఖల్విదం బ్రహ్మ" అని వేదాలలో చెప్పబడినా, అంటే అంతా ఒక్కటే అయినా ఇతరుల కాళ్ళకు మొక్కడం, పాదాభివందనాలు చేయడం అన్నది వారు ఎక్కువ వారు, నేను తక్కువ వాడిని అనే అపోహ.

9. అంతేకాదు సమస్త జీవులు ఒకే భగవంతుని వివిధ రూపాలు అయినా, మానవులు వేరు, జంతువులు వేరు, పక్షులు వేరు, జలచరాలు వేరు అనే అపోహ.

10. మాంసం తిన్నా కోడిగుడ్లు తిన్నా బలం వస్తుందనే అపోహ.

అంతేకాదు మాంసాహారమే రుచికరమైన ఆహారం అనే అపోహ. అంతేకాదు మాంసాహారం తింటేనే పని చేసుకోగలమనే అపోహ.

11. మాంసం తినకపోతే మనిషేకాడు, మానవుల సహజమైన ఆహారం మాంసమే అన్న అపోహ. భగవంతుడు నా కోసమే ఆపక్షులను, జంతువులను సృష్టించాడు అనే అపోహ.

12. మందుల ద్వారానే రోగాలు నయమవుతాయనే అపోహ.

13. మన జీవితంలో అంటే మన వాస్తవాలకు మనమే కారణం అయినా, దానికి వేరే ఎవరో కారణం అనే అపోహ.

14. తాను చేసుకున్న కర్మలను బట్టి తన జీవితంలో మంచి చెడులు జరుగుతుంటే, అన్నిటికీ దేవుడే కారణం అనే అపోహ. అందుకే మంచి జరిగితే దేవుడి దయ వల్ల అంటారు, జరగకపోతే దేవుడికి ఇంకా దయ కలగలేదు అంటారు. చెడు జరిగితే ఏమిటో దేవుడు నాకు అన్ని కష్టాలే ఇచ్చాడు అంటారు.

15. తన జీవితంలో తాను చేసుకున్న కర్మల నుంచి, తాను ఎంచుకున్న కర్మలే తన నుదుటన వ్రాయబడితే ఎవరో బ్రహ్మ వ్రాశాడు అనే అపోహ.

16. తాను సర్వశక్తి మంతుడైనా, ఏదైనా సాధించ గలిగి ఉన్నా, తనను తాను ఉద్ధరించుకో గలిగి ఉన్నా, ఉద్ధరించు కోవాల్సి ఉన్నా, ఎవరో వచ్చి సాయం చేస్తారు, రక్షిస్తారు, కాపాడుతారు, ఉద్దరిస్తారు అనే అపోహ.

17. తన ముక్తికి కానీ, మోక్షానికి కానీ ప్రయత్నించ వలసి ఉండగా, ఎవరో ముక్తిని ఇస్తారు, మోక్షాన్ని ఇస్తారు అనే అపోహ.

18. ఈ సృష్టిలో నేను అనేది, నాది అనేది లేకపోయినా, అంతా ఒక్కటే చైతన్యం అయినా, ఈ సంసారం నాది, వీళ్లంతా నావాళ్లు అనే

అపోహ. నేను సంపాదించు కున్నవన్నీ నావే అనే అపోహ. నాకు ఇన్ని ఉన్నాయి, నేను ఇంత సంపాదించాను, ఈ స్థితికి ఎదిగాను అనే అపోహ.

19. భూమి మీద ఏది శాశ్వతం కాకపోయినా అన్ని ఉంటాయి అనే అపోహ.

20. చనిపోయే వరకే జీవితం, చనిపోయిన తరువాత ఇక జీవితం లేదనే అపోహ.

21. అంతా ఎక్కడెక్కడో లోకాల నుంచి వచ్చిన ఆత్మలే అయినా, నా వారు, నా పిల్లలు, నా భర్త, నా భార్య, నా తల్లి, నా తండ్రి, నా బంధువులు అన్న అపోహ.

22. సృష్టిలోని ధర్మాలు గొప్పవే అయినా, ధర్మాలు పాటించవలసి ఉన్నా, ఆచారాలే గొప్పవని భావిస్తూ ఆచారాలే పాటించాలి అనే అపోహ.

23. ఈ సృష్టిలో తెలుసుకోవలసినవి ఎన్నో ఉండగా, నాకు అన్నీ తెలుసు, నాకు తెలిసిందే, నేను తెలుసుకున్నదే కరెక్ట్ అనే అపోహ.

24. తాను శక్తివంతుడై ఉన్నా, శక్తిలేని వాడిని అనే అపోహ.

25. కనబడేదే తప్ప ఇంకేమీ లేదు అనే అపోహ.

26. తాను చేసిన తప్పులు, పాపాలు ఎవరు చూడటం లేదనే అపోహ.

ఇన్ని రకాల అపోహలున్న వారు అంటే బ్లాక్స్ ఉన్నవారు సరైన విధంగా ఎలా జీవిస్తారు? సమస్యలను, కష్టాలను, ఎలా అధిగమిస్తారు? ప్రాపంచికంగా సుఖ, సంతోషాలతో ఎలా జీవిస్తారు? అధ్యాత్మికంగా ఎలా ఎదుగుతారు? ఆత్మజ్ఞానాన్ని ఎలా సంపాదించుకుంటారు?

ఇటువంటి అపోహలు అంటే బ్లాక్స్ తొలగాలంటే ఆధ్యాత్మికంగా ఎదగాలి, బుద్ధి వికసింప చేసుకోవాలి, ఆత్మజ్ఞానం సంపాదించుకోవాలి.

దానికి 'శ్వాస మీద ధ్యాస' ఉంచి ధ్యానం చేయాలి, సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి.

# సరైన పిల్లల పెంపకం

ప్రస్తుతం సమాజంలో చాలామంది తల్లిదండ్రులకు పిల్లలే గురించే ఎంతో ఆందోళన చెందుతున్నారు ఎందుచేతంటే కొంతమంది పిల్లలు చెప్పిన మాట వినరు ఇంకా కొంతమంది ఒకటి చెప్తే ఇంకొకటి చేస్తారు ఇంకా కొంతమంది ప్రతి దానికి పేచి పెడతారు ప్రక్క వాళ్ళ దగ్గర ఏది ఉంటే అదే తమకి కావాలంటారు ఇలా పిల్లల వల్ల చాలా ఇబ్బందులు పడేవాళ్ళు ఉన్నారు అందుకే చాలామంది తల్లిదండ్రులు ఏమంటారు అంటే మా పిల్లల్ని ఎలా పెంచాలని అడుగుతారు వారిని మంచి మార్గంలో పెట్టాలంటే ఏం చేయాలి? అని కూడా అడుగుతారు. అందుచేత పిల్లల్ని సరైన విధంగా ఎలా పెంచాలో ఇప్పుడు తెలుసుకుందాం.

1. అన్నిటి కంటే ముఖ్యం, వారి ప్రవర్తన ఎలా ఉండాలని అనుకుంటారో! మీ ప్రవర్తన కూడా అలాగే ఉండాలి.

2. వారు ఎలా జీవించాలని అనుకుంటారో! మీరు కూడా అలాగే జీవించాలి.

3. వారు దేనికి ప్రాముఖ్యం ఇవ్వాలని అనుకుంటారో! మీరు కూడా వాటికే ప్రాముఖ్యం ఇవ్వాలి.

4. అలా వారిని సరిగా పెంచాలంటే? మీరు ముందు జ్ఞానవంతులు అవ్వాలి. అంటే ధ్యానం చెయ్యాలి, వారికి కూడా ధ్యానం నేర్పాలి.

5. మీ వృద్ధాప్యంలో మీ పిల్లలు మిమ్మల్ని ఎలా చూడాలని అనుకుంటారో! మీరు కూడా ప్రస్తుతం మీ వృద్ధ దంపతుల్ని అలాగే చూసుకోవాలి.

6. భయం కాదు, సాహసం నేర్పాలి.

7. వారిని బలవంతుల్ని కాదు, శక్తి వంతుల్ని చేయాలి.

8. అంతా వేరు, వేరు కాదు, అంతా ఒకటే అని చెప్పాలి.

9. హింసించడం కాదు, ప్రేమించడం నేర్పాలి.

10. జీవులపై కాఠిన్యం కాదు, కరుణ చూపడం నేర్పాలి.

11. బలహీనుల్ని బాధించడం కాదు, రక్షించడం నేర్పాలి.

12. నీతులు చెప్పడం కాదు, ఆచరించడం మీద దృష్టి ఉంచడం నేర్పాలి.

13. వారిని పోషించడమే కాదు వారి వ్యవహారం కూడా ఎలా ఉందో చూసుకోవాలి.

14. క్షరవిద్యేకాదు – అక్షరవిద్య కూడా నేర్పాలి.

15. పుచ్చుకోవడం కాదు, ఇవ్వడం నేర్పాలి.

16. సంపాదించడమే కాదు, సేవచేయడం నేర్పాలి.

17. దేవుళ్ళను ఆరాధించడం కాదు, వారిని ఆదర్శంగా తీసుకోవడం నేర్పాలి.

18. దేవుళ్ళను ప్రార్థించడం కాదు, దేవుళ్ళు చెప్పింది పాటించడం నేర్పాలి.

19. కోరడం కాదు, కృషి చేయడం నేర్పాలి.

20. నిత్య, అనిత్య వివేకం కలిగించాలి

21. వీరప్పన్‌లా కాదు, వివేకానందునిలా తయారు చేయాలి.

# ఇంట్లో ఉండి చేసేవి

మానవునకు ఏదైనా సాధ్యమే! మానవుడు ఇంట్లో ఉన్నా ఏదైనా సాధించగలడు. గొప్ప గొప్ప పనులు చేయగలడు, గొప్పవాడు కాగలడు, ఎంతోమందికి ఆదర్శం కాగలడు, ఎంతోమందికి దారి చూపించగలడు, సరైన విధంగా తీర్చి దిద్ద గలడు.

తాను కూడా ఎంతో ఎదగ గలడు, ధ్యానాన్ని చేయగలడు, జ్ఞానాన్ని సంపాదించుకో గలడు, కర్మలు రహితం చేసుకోగలడు, ఉన్నత లోకాలు చేరుకోగలడు ఇదంతా ఇంట్లో ఉండి చేయగలిగినవే, సాధించగలిగినవే.

పని చేసేవారికి ఏది ఆటంకం కాదు. ఎక్కడ ఉన్నా వారికి ఇబ్బంది ఉండదు, వారు ఎక్కడ ఉన్నా పని చేస్తారు. ఒకరకంగా బయట చేసే పని కంటే ఇంట్లో కూర్చుని పనిచేస్తున్న వాడికి ఏదైనా సాధ్యమే! ఎంతైనా సాధ్యమే! అసలు చెయ్యడానికి హద్దులు లేవు అని తెలుసుకోవాలి.

అలా ఎంతో మంది మేధావులు ఇంట్లో ఉండే ఎన్నో కనిపెట్టారు, ఎన్నో కొత్తవి ఆవిష్కరించారు, లోకానికి ఎంతో మేలు చేశారు.

చూడండి విలియం షేక్స్పియర్ ఎన్ని గ్రంథాలు వ్రాశాడు? ఎంత గొప్ప జ్ఞానాన్ని లోకానికి అందించాడు? మనం చూశాం కదా? అలాగే విశ్వనాథ సత్యనారాయణ గారు వేయి పడగలు పుస్తకం వ్రాసారు కదా?

నా వల్ల కాదు అన్నది వ్యర్థ ప్రేలాపన. త్యాగరాజు, అన్నమయ్య లాంటి వారు ఎంతోమంది ఇంట్లో ఉండే సాధన చేసి, ఎంత గొప్పవారు అయ్యారు? అలా ఇంట్లో ఉండి ఏదైనా చేయవచ్చు అన్నది తల్లిదండ్రులు అలవాటు చేసుకోవాలి, పిల్లలకు నేర్పాలి.

అలాగే చదువులలో ఉన్నతమైన స్థితికి ఎదిగిన వారు ఎంతమంది ఇంట్లో కూర్చునే సాధించారు. అలాగే మన పిరమిడ్ మాస్టర్ లందరూ

ఇంట్లో ఉండే ఎన్ని పనులు చేస్తున్నారు? ఎంత ధ్యానం చేస్తున్నారు? ఎంత జ్ఞానం సంపాదిస్తున్నారు? జ్ఞానం బోధిస్తున్నారు?

అలాగే అనిబిసెంట్, బ్లావేట్స్కి, లెడ్ బీటర్ లాంటివారు ఇంటిలో ఉండే ఎన్నో ఆధ్యాత్మిక గ్రంధాలు వ్రాసి థియసోఫికల్ సొసైటీ స్థాపించారు.

అందుచేత గుర్తుంచుకోండి చేతినిండా పని ఉంటే? అంటే రోజు ఇంట్లో ఉండే ధ్యానం చేస్తే? కంటినిండా నిద్ర ఉంటుంది, ఒంటినిండా ఆరోగ్యం ఉంటుంది, మనసు నిండా శాంతి ఉంటుంది, బుద్ధి నిండా వివేకం ఉంటుంది, ఆత్మ నిండా జ్ఞానం, సంతృప్తి ఉంటుంది.




## ब्रह्मविध्वरिष्ठ तटवर्ति राज्यलक्ष्मी के हिन्दी किताब

1) एक और जन्म ......................................Rs.160/-
2) साधना में स्थितियाँ.................................. Rs.80/-
3) ज्ञान माला............................................ Rs.70/-
4) श्री दत्तात्रेय जी का 24 गुरूओं ।................. Rs.70/-
5) अविद्या क्या है ?.................................... Rs.70/-
6) अगर मानव को योगी बनना है तो ?............ Rs.60/-
7) गुरु पूर्णिमा का विशिष्टता ......................... Rs.60/-
8) महात्माओं का संदेशों ............................... Rs.50/-
9) मानव के कर्तव्यों .................................... Rs.50/-
10)गुरु पूर्णिमा का विशिष्टता ......................... Rs.50/-
11)शाकाहार ही मानव का आहार है ! ............... Rs.50/-

## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ధ్యాన యజ్ఞంలో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**



# Tatavarthy Raghavarao Sir
# Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Which is the right meditation ? | Rs.100 |
| 4. | Die before death! | Rs.120 |
| 5. | The Law of Karma | Rs.100 |
| 6. | What is Meditation? | Rs.80 |
| 7. | True Path | Rs.80 |
| 8. | Why soul-knowledge | Rs.70 |
| 9. | What comes after death ? | Rs.70 |
| 10. | How to improve Financial Status ? | Rs.60 |
| 11. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 12. | What is Intention? | Rs.50 |
| 13. | Why is this life? | Rs.50 |
| 14. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 15. | Meditation for the Development of Students | Rs.40 |
| 16. | Non violence and vegetarianism | Rs.40 |

**REBIRTH (Tatavarthy Rajya Lakshmi) Rs.150**



# श्री तटवर्ती वीर राघवराव के हिन्दी किताब

1. आत्म शास्त्र ।........................................................ Rs.200/-
2. ध्यान विद्या ।........................................................ Rs.160/-
3. भगवद् गीता का सार ।........................................ Rs.160/-
4. सत्य मार्ग ।........................................................ Rs.160/-
5. मरने से पहले मरना है। ........................................ Rs.130/-
6. गाईडिंग ध्यान क्यों नहीं ?.................................... Rs.120/-
7. भगवान कौन है।.................................................... Rs.120/-
8. कर्म सिद्धांत ।........................................................ Rs.120/-
9. विज्ञान का अर्थ – निहितार्थ ।.................................. Rs.120/-
10. ब्रह्म ज्ञान ।........................................................ Rs.100/-
11. यह जीवन क्यों है ? ............................................ Rs.100/-
12. मेहर बाबा का संदेश ।............................................ Rs.100/-
13. कौन सा ध्यान सही है ?.......................................... Rs.100/-
14. इच्छाओं के कारण होने वाली हानियाँ...................... Rs.100/-
15. मरने के बाद, साथ में आने वाले विषयों ।.................Rs.80/-
16. भगवत के दृश्यों का अर्थ ।......................................Rs.80/-
17. आत्म हंतक कौन होता है ।......................................Rs.70/-
18. स्त्री जन्मों में सीखने वाले विषयों, पुरुष जन्मों में सीखने वाले विषयों।. Rs.70/-
19. दुख निवारण का मार्ग................................................Rs.75/-
20. उत्तम पुरूष............................................................Rs.60/-
21. आर्थिक स्थिति बढाना है तो ? ...............................Rs.60/-
22. निर्वाण मार्ग............................................................Rs.60/-
23. सत्य........................................................................Rs.50/-
24. क्या हम इस लोक के वासी हैं या परलोक के वासी हैं ? ......... Rs.50/-
25. गुरू को पहचानना कैसे ?.........................................Rs.50/-
26. विद्यार्थियों के विकास के लिए ध्यान विद्या ...............Rs.50/-
27. शाकाहार ही मानव का आहार है! ..............................Rs.50/-
28. ब्रह्मं क्या है ? .........................................................Rs.50/-
29. संकल्प अर्थात ?.......................................................Rs.40/-

# పిరమిడ్ మాస్టర్ల 18 ఆదర్శ సూత్రాలు

1. సరియైన ధ్యానం అంటే "ఆనాపానసతి" ధ్యానం చేయడం, అందరి చేతా చేయించడం.
2. సరియైన ఆధ్యాత్మిక పుస్తకాలను చదవడం; వాటినే, అందరిచేతా, చదివించడం.
3. ధ్యానానుభవాలనూ, పుస్తక జ్ఞానాన్నీ విధిగా అందరూ, పరస్పరం, పంచుకోవడం.
4. విధిగా పౌర్ణిమ ధ్యానం చేయడం ; అందరిచేతా పౌర్ణమి ధ్యానాన్ని చేయించడం.
5. వీలయినంత మౌనం పాటించడం.
6. వీలయినప్పుడల్లా పిరమిడ్ శక్తిని ఉపయోగించుకోవడం.
7. మందులనూ, డాక్టర్లనూ మర్చిపోండి! స్వీయ ధ్యాన శక్తితోనే, ఎవరిని వారే స్వస్థత పరచుకోవాలి.
8. మాంసాహారం ముట్టకండి! కోడిగ్రుడ్లు సైతం నిషిద్ధం! శాఖాహారంలోనూ పరిమిత ఆహారమే యుక్తం.
9. ప్రకృతితో సహజీవనం నెరపుతూ వుండాలి; అడవుల్లో, వనసీమల్లో విహారయాత్రలు, ట్రెక్కింగ్ లు అధికంగా చేస్తూండాలి.
10. ఆధ్యాత్మికతలో ప్రత్యేక వేషధారణ, నామధారణలు లేవు! నామాలు, బొట్లు తదితరాలు ససేమిరా వుండకూడదు!
11. చిన్నప్పటి నుంచే పిల్లలకు ధ్యాన శిక్షణ ఇవ్వడం.
12. ఎవ్వరూ శిష్యులుగా వుండకూడదు.... అందరూ మాస్టర్లుగానే విరాజిల్లాలి.
13. ధ్యాన శిక్షణలో 'డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాలు' అన్నది ఏ మాత్రం లేకపోవడం.
14. విగ్రహారాధన కాదు! ఆత్మ ఆరాధనే ముక్తికి మార్గం! జీవించి వున్న మాస్టర్లనూ పూజించకూడదు.
15. ఎవరి సమస్యలను వారే, తమ తమ స్వీయ ఆత్మశక్తిని ఉపయోగించి పరిష్కరించుకోవడం.
16. గృహస్థులుగా వుంటూనే, ఎవరి పనులు వారు చూసుకుంటూనే, జీవన్ముక్తిని సాధించడం.
17. అన్ని గ్రామాల లోనూ, అన్ని పట్టణాలలోనూ విధిగా పిరమిడ్ ధ్యానకేంద్రాలు నెలకొల్పడం.
18. పిరమిడ్ మాస్టర్లందరూ తమ తమ ధ్యానానుభవాలను గ్రంథరూపం చేసి విధిగా ప్రచురించాలి.

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
28) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
29) జ్ఞాన జ్యోతి - రూ.70/-
30) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
31) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
33) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
34) బుద్ధుని సందేశాలు - రూ.70/-
35) భూతదయే దైవత్వం - రూ.70/-
36) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
37) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
38) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
39) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
40) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
41) బ్రహ్మాజ్ఞానం - రూ.60/-
42) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
43) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
44) అతీంద్రియ శక్తులు - రూ.60/-
45) ఆలోచించండి - రూ.60/-
46) నిర్వాణ మార్గం - రూ.60/-
47) ధ్యానులకు సూచనలు - రూ.60/-
48) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
49) సంకల్పమంటే? - రూ.50/-
50) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
51) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
53) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
54) మూడురకాల జీవితాలు -రూ.40/-
55) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
56) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
57) బ్రహ్మం అంటే? -రూ.40/-
58) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
59) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
60) మహాత్ముల సందేశాలు - రూ.40/-
61) సత్యం - రూ.40/-
62) చక్రాలు - రూ.40/-
63) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
64) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
65) మౌన ధ్యానం - రూ.40/-
66) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
67) శాకాహారమే మానవాహారం - రూ.15/-
68) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



ప్రతి మానవుడికి మూడు రకాల భవిష్యత్తులు ఉంటాయి. చాలా మంది చనిపోయేవరకు ఉండే జీవితమే అంటే ఈ జన్మలో ఉండే శేష జీవితమే ఒక భవిష్యత్తు.

చనిపోయిన తర్వాత కూడా మీరు వుంటారు. అంటే ఇంకొక జీవితం వుంటుంది. అది కూడా మీ రెండవ భవిష్యత్తు.

చనిపోయిన తర్వాత కూడా మీరు ఇంకో జన్మ తీసుకుంటారు. ఆ జన్మలో ఉండే జీవితం కూడా మీ మూడవ భవిష్యత్తు! మీరు తరువాత జన్మల గురించి ఆలోచించకపోతే ఇప్పుడు ఎలా బాధపడుతున్నారో అప్పుడు అలానే బాధపడాలి.

అలా ఈ మూడు రకాల భవిష్యత్తు బాగుండాలి అంటే మీరు ఎలా జీవించాలి? ఏమిచేయాలి?

మీ భవిష్యత్తు బాగుండాలి అంటే ముఖ్యంగా మీ బుద్ధిని వికసింప చేసుకోవాలి, మరణించిన తర్వాత ఉండే భవిష్యత్తు బాగుండాలి అంటే జ్ఞానం సంపాదించుకోవాలి, మరలా వచ్చే జన్మ తీసుకున్నాక ఉండే జీవితం బాగుండాలి అంటే యోగి కావాలి.

ఈ మూడు పనులు ఈ జీవితంలో చేసినట్లయితే మీ మూడు రకాల భవిష్యత్తు బాగుండటమే కాదు, మీ జీవిత లక్ష్యం అయిన సత్యలోక ప్రాప్తిని కూడా మీరు పొందగలరు.

రూ.50/-

- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు